చౌల్ల తండాలో వరి నాట్లు వేసి నిరసన తెలిపిన గిరిజనులు 3

# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

జిల్లా ప్రగతికి ప్రజల సహకారం కావాలి

మిగతా 6వ పేజిలో..

సూర్యాపేట | మంగళవారం | 30-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 156 | పేజీలు: 4 | వెల: రూ.1/-



## ముగిసిన లాల్‌దర్వాజ బోనాలు

**రెండ్రోజుల పాటు వైభవంగా వేడుకలు**

హైదరాబాద్,జూలై29(( ( నిజం చెపుతాం న్యూస్ )

రెండ్రోజుల పాటు జరిగిన లాల్‌దర్వాజ బోనాలు ఎంతో వైభవంగా ముగిశాయి. యాపకొమ్మలు చేతిలో పట్టుకొని.. బోనాలను నెత్తిమీద పెట్టుకొని.. ఆడబిడ్డలు ఆలయాలకు పోటెత్తారు. ఇంటిల్లిపాది సల్లంగా చూడు తల్లి.. అంటూ.. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుదరువులతో సిటీ బస్తీలన్నీ దద్దరిల్లాయి. ప్రతిష్టాత్మక లాల్‌దర్వాజ సింహవాహిని ఆలయానికి భక్తులు పోటెత్తారు. హైదరాబాద్‌లో లాల్ దర్వాజా బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి కోసం ప్రత్యేక ఘటం ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవారికి మొక్కులను చెలించుకుంటున్నారు. మహంకాళి అమ్మవారికి బోనాలను భక్తులు సమర్పించారు. 23 ప్రధాన ఆలయాలో బోనాల జాతర ఘనంగా కొనసాగింది. బోనాల సందర్భంగా పలు ఆలయాల్లో భక్తుల కోసం అన్నదానాలకు ఏర్పాట్లు చేసారు. ఆలయాలన్నింటిని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి..మొక్కులు చెల్లించుకున్నారు.

మిగతా 2వ పేజిలో..

### ఇచ్చిన హామీ మేరకు

# రుణమాఫీ

- నేటినుంచి లక్షన్నర రుణాల జమ
- ఆగస్ట్ పదిహేనులోగా 2లక్షల మాఫీ
- సిఎం రేవంత్ ప్రకటనతో పక్కాగా కార్యాచరణ



హైదరాబాద్,జూలై29(( (( నిజం చెపుతాం న్యూస్ )

ఆగస్టులో రుణమాఫీ పక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు కార్యాచరణ సాగుతోంది. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం అని ప్రకటించారు. దీంతో ఈ నెలాఖరుకు లక్షన్నర లోపు రుణాలు మాఫీ కానున్నాయి. తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటికిమొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి

మిగతా 2వ పేజిలో..

## ఆత్మరక్షణలో పడ్డప్పడల్లా అబద్దాల ప్రకటనలు

**సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తాం**

**సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్,జూలై29(( నిజం చెపుతాం న్యూస్ )

పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా ముఖ్యమంత్రి సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్క దారి పట్టిస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్ చాట్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ఇస్తామని అన్నారు. సభా నాయకుడు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు.గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర



కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా మాజీ సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని

మిగతా 2వ పేజిలో..

## డిజిటల్ కరెన్సీ పైలట్ టెస్టింగ్

- డిజిటల్ ఎకానమీ 20 శాతానికి చేరుతుంది
- ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

ముంబై,జూలై29( నిజం చెపుతాం న్యూస్ )

ప్రముఖ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వినియోగదారులకు రిటైల్ చెల్లింపుల అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చిందని ఆర్‌బిఐ పేర్కొంది. ఇది లావాదేవీలను వేగంగా, మరింత సౌకర్యవంతంగా



చేసిందని వెల్లడించింది. ఈ క్రమంలో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ

మిగతా 2వ పేజిలో..

## 31న గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

**త్రిపుర రాజవంశానికి చెందిన వ్యక్తి వర్మ**

హైదరాబాద్,జూలై29( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర కొత్త గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితులైనందున ఆయన ఈ నెల 31న రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించనున్నారు.

మిగతా 2వ పేజిలో..

## విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి

- విద్యుత్ సివిల్ పనులన్నీ అనుయాయులకు కేటాయింపు
- అసెంబ్లీలో గత ప్రభుత్వ విధానాలపై రేవంత్ విమర్శలు

హైదరాబాద్,జూలై29 నిజం చెపుతాం న్యూస్ )

విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాటు తదితర విషయాల్లో అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. గత ప్రభుత్వ అక్రమాలను వెల్లడిస్తూ సిఎం రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. అలాగే విద్యుత్ కమిషన్ విసయంలో ఛైర్మన్‌ను మార్చాలని సుప్రీం సూచించిందే తప్పు.. విచారణను ఆపమనలేదని అన్నారు. విచారణ ఆపాలని కోర్టుకు వెళ్లిన కెసిఆర్..ఎందుకు విచారణను అడ్డుకుంటున్నట్లో చెప్పాలన్నారు. ప్రశోత్తరాలపై చర్చను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రద్దు చేశారు. ఆర్థిక నిర్వహణ , ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ డిమాండ్స్‌పై చర్చ చేపసట్టారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

## గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ

- ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం
- గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం
- వందరోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి
- జర్నలిస్టులకు తక్కువ ధరల్లో ఇళ్ల నిర్మాణం
- హౌజింగ్ సమీక్షలో చంద్రబాబు నిర్ణయం



అమరావతి,జూలై29 నిజం చెపుతాం న్యూస్ )

గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల హామీని నెరవేరుస్తూ గృహ నిర్మాణ శాఖ సమీక్షలో చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు హౌసింగ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులకు సీఎం సూచనలు, సలహాలు చేశారు. ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం మంత్రి పార్థసారధి మీడియాకు పలు కీలక విషయాలు వెల్లడించారు.

మిగతా 2వ పేజిలో..

## మదనపల్లి ఘటనలో ముమ్మర దర్యాప్తు

- సంబధిత అధికారులపై సస్పెన్షన్ వేటు
- మాజీమంత్రి పెద్దిరెడ్డి పిఎ ఇంట్లో పలు ఫైళ్లు స్వాధీనం

అమరావతి,జూలై29( నిజం చెపుతాం న్యూస్ )

అన్నమయ్య జిల్లాలో సంచలనంగా మారిన మదనపల్లె సబ్‌కలెక్టర్ ఆఫీసులో ఫైళ్ల దగ్ధం కేసును ఏపీ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. కలెక్టరేట్‌లో ఫైళ్ల దగ్ధం అయిన కేసులో సంబంధిత అధికారులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. మాజీ ఆర్డీవో మురళితో పాటు ప్రస్తుత ఆర్డీవో హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్‌లను ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ మేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో ÷ళ్లు దగ్ధం ఘటనపై ఏపీ ప్రభుత్వం సీరియస్ గా ఉంది. సీఎం చంద్రబాబు సైతం అగ్ని ప్రమాదం అనంతరం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదంలో కీలక ఫైళ్లు దగ్ధమై నప్పటికీ, సంబంధిత అధికారులు సకాలంలో స్పందించకపోవడంపై ఆయన సీరియస్ అయ్యారు. కీలక ÷ల్స్ కాలిపోవడంతో అత్యవసర విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. చంద్రబాబు ఆదేశాలతో ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు అక్కడికి వెళ్లి పరిశీలించారు. నూతన సబ్ కలెక్టర్ బాధ్యతలు చేపట్టడానికి ముందే మదనపల్లెలో ఈ ఘటన జరగడంపై ఉద్దేశపూర్వకంగా జరిగిందా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మదనపల్లె ఫైళ్ల దగ్ధం

మిగతా 2వ పేజిలో..

# గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ

➢ మొదటి పేజి తరువాయి

గ్రామాల పరిధిలో పేదలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పట్టణాల్లో పేదలకు 2 సెంట్ల స్థలాన్ని ఇస్తామని అన్నారు. కొత్త లబ్దిదారులకు ఈ విధానం అమలు చేయనున్నామని వివరించారు.

గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించాం. ఇళ్ల నిర్మాణమనేది ప్రభుత్వానికి హై ప్రయార్టీగా ఉంటుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాబోయే వందరోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం. వచ్చే ఏడాదిలోపు 8.25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నాం. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్దిదారులను పక్కన పెట్టేసింది. ఇళ్లు పూర్తి అయినా వైసీపీ ప్రభుత్వం పేమెంట్లు చెల్లించలేదు. ఇలాంటి బాధిత లబ్దిదారులకు చెల్లింపులు జరపాలని చంద్రబాబు ఆదేశించారు. మధ్య తరగతి ప్రజలకు ఎంఐజీ లే అవుట్లని ఏర్పాటు చేస్తామని మంత్రి పార్థసారధి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణం చేపట్టి.. తక్కువ ధరలకు ఇళ్లను నిర్మించి ఇస్తాం. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహ నిర్మాణశాఖకు అప్పగించాలనే అంశంపై చర్చ జరిగింది. ఇప్పటికే ప్రారంభించిన ఇళ్లను పూర్తి చేస్తాం. జగన్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి..

మౌలిక సదుపాయాలను కల్పించలేదు.. మా ప్రభుత్వంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఒక్క హౌసింగ్ శాఖలోనే రూ. 10 వేల కోట్ల మేర నష్టం వాటిల్లింది. ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపట్టింది. 2014 - 2019 మధ్య కాలంలో నాలుగున్నర లక్షల మందికి రాష్ట్ర నిధులతో ఇళ్ల నిర్మాణం చేపట్టామని మంత్రి పార్థసారధి పేర్కొన్నారు.

గ్రామాల పరిధిలో పేదలకు 3 సెంట్లు, పట్టణాల్లో పేదలకు 2 సెంట్ల స్థలాన్ని ఇవ్వాలని.. కొత్త లబ్దిదారులకు ఈ విధానం అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే-అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించామన్నారు.

ఇళ్ల నిర్మాణమనేది తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశంగా ఉంటుందని సీఎం చంద్రబాబు సమీక్షలో స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి మౌలిక సదుపాయాలను కల్పించలేదని.. అలాంటి చోట మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఒక్క హౌసింగ్ శాఖలోనే రూ.10 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-2019 మధ్య కాలంలో నాలుగున్నర లక్షల మందికి రాష్ట్ర నిధులతో ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

## ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా అబద్ధాల ప్రకటనలు

➢ మొదటి పేజి తరువాయి

అబద్ధమాడారని ధ్వజమెత్తారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరే లాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను తప్పుదోవ పట్టించారని ఆక్షేపించారు. నిన్నటి సమావేశంలో విద్యుత్ మీటర్లపై కూడా తప్పుడు పత్రంతో సీఎం సభను తప్పుదోవ పట్టించారని అన్నారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారని అన్నారు. ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింపజేశారని ఏకిపారేశారు. పోతిరెడ్డిపాడుపై దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాఝశేఖర్‌రెడ్డి హయాంలో తాము పదవుల కోసం పెదవులు మూసుకున్నామని రేవంత్ తమపై ఆరోపణలు చేశారని దుయ్యబట్టారు. పోతిరెడ్డిపాడుపై జీఓ రాకముందే తాము వైఎస్ కేబినెట్ నుంచి వైదొలిగామని స్పష్టం చేశారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి అనే విమర్శించారు. తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే తాము రాజీనామా చేశామని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదని ఆక్షేపించారు. రేవంత్ లాంటి వారు రాజీనామా చేయలేదనే ఆనాడు బలిదానాలు జరిగాయని చెప్పారు. ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ తెలంగాణ కోసం పని చేయలేదని విమర్శలు చేశారు.ఎల్ఆర్ఎస్ గురించి రేవంత్ అప్పుడు ఏం మాట్లాడారు ఇప్పుడేం చేస్తున్నారని ప్రశ్నించారు. మంత్రులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి , మల్లు భట్టి విక్రమార్క , ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్ఎర్ఎస్ ను ఫీజులు లేకుండా చేయాలని ఆనాడు డిమాండ్ చేశారని అన్నారు. ఇప్పుడేం చేస్తున్నారని అన్నీ ద్వంద్వ ప్రమాణాలేనని ఆరోపించారు. జైపాల్ రెడ్డి తెలంగాణకు ఏ పార్టీనైనా ఒప్పించారా అని నిలదీశారు. రుణ మాఫీపై రేవంత్ ది గోబెల్స్ ప్రచారం చేశారని దుయ్యబట్టారు. రూ.31 వేల కోట్లు రుణమాఫీకి అవుతుందని రూ.25 వేల కోట్లే బడ్జెట్‌లో పెట్టారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ

➢ మొదటి పేజి తరువాయి

చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. మంగళవారం రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వనికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్దిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

# 31న గవర్నర్‌గా జిష్టుదేవ్ వర్మ ప్రమాణం

.

➢ మొదటి పేజి తరువాయి

ఈ మేరకు గవర్నర్ కార్యాలయం ఏర్పాట్లు చేస్తోంది. తమిళిసై సౌందరరాజన్ స్థానంలో జార్ఖండగ్ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణను ఇన్‌చార్జి గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించిన విషయం తెలిసిందే. ఆయన సోమవారం రిలీవ్ అవుతున్నారు. రాధాకృష్ణ మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. రాధాకృష్ణన్ సహా మొత్తం 9 రాష్ట్రాలకు రాష్ట్రపతి గవర్నర్లను నియమించారు. ఇక రాధాకృష్ణ స్థానంలో జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చెప్పట్టనున్నారు. ఈ సందర్భంగా సోమవారం రాజ్ భవన్ కు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు వెళ్లి రాధాకృష్ణన్ కు వీడ్కోలు పలికారు. కాగా.. బోనాల సందర్భంగా ప్రజలకు రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. మహంకాళి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, పంటలతో రాష్ట్రం సస్యశ్యామలం కావాల ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక ఈ నెల 31వతేదీ సాయంత్రం 5 గంటలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బాధ్యతలు చేపట్టనున్నారు. జిష్ణు దేవ్ వర్మ 1957 ఆగస్టు 15న జన్మించారు. త్రిపుర రాష్ట్ర పూర్వపు రాజవంశానికి చెందిన జిష్ణు దేవ్ వర్మ.. రామజన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో బీజేపీలో చేరారు. ఆయన గతంలో 2018 నుంచి 2023 వరకూ త్రిపురలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలలో జిష్ణు దేవ్ వర్మ సెపాహిజాలా జిల్లాలోని చరిలం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. జిష్ణు దేవ్ వర్మ రచయిత కూడా కావడం విశేషం. ఆయన ఇటీవల తన జ్ఞాపకాల పేరుతో పుస్తకం విడుదల చేశారు. అంతే కాకుండా జిష్ణు దేవ్ వర్మ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కూడా కావడం గమనార్హం. ఆయన సతీమణి పేరు సుధా దేవ్ వర్మ. కేంద్ర ప్రభుత్వం 10 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. ఏడుగురిని కొత్తగా నియమించగా.. ముగ్గురిని ఓ చోటి నుంచి మరో చోటుకు బదిలీ చేసింది. త్రిపుర మాజీ డిప్యూటీ సీఎం జిష్ణుదేవ్ శర్మ (66) తెలంగాణ నూతన గవ్నరర్‌గా నియమితులయ్యారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ వర్మ 1957, ఆగస్ట్ 15న జన్మించారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. 2018 - 23 మధ్య త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఝార్ఖండ్ గవర్నర్‌గా పని చేస్తూ తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తోన్న సీపీ రాధాకృష్ణన్‌ను కేంద్రం మహారాష్ట్రకు బదిలీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న రమేష్ బైస్‌ను తప్పించింది. ÷ూజస్థాన్ బీజేపీ సీనియర్ నేత ఓం ప్రకాశ్ మాథుర్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమించింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న లక్షణ్ ప్రసాద్ ఆచార్య అస్సాం గవర్నర్‌గా బదిలీ అయ్యారు. ఆయనకు మణిపూర్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, ప్రస్తుతం మణిపూర్ గవర్నర్‌గా ఉన్న అనసూయ ఉయికేను తప్పించింది. అలాగే, రాజస్థాన్ గవర్నర్‌గా మహారాష్ట్ర మాజీ స్పీకర్ హరిభావ్ కిషన్‌రావ్ బాగ్డే నియమితులయ్యారు. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న సీనియర్ నేత కల్‌రాజ్ మిశ్రాను తప్పించారు. యూపీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈయన బరేలీ నుంచి వరుసగా 1989 నుంచి వరుసగా 2019 వరకూ (2009 - 2014 వరకూ మినహాయించి) గెలు పొందుతూ వచ్చారు. తెలంగాణ బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డిని త్రిపుర గవర్నర్‌గా నియమించింది. ఛత్తీస్‌గఢ్ ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పదవీ కాలం పూర్తి కాగా.. అస్సాం మాజీ ఎంపీ రమెన్ డేకాను ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమించింది. కర్ణాటక మాజీ మంత్రి సీహెచ్ విజయశంకర్ మేఘాలయ గవర్నర్‌గా నియమించింది. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న ఫగు చౌహాన్‌ను తప్పించింది. అస్సాం గవర్నర్‌గా గులాబ్ చంద్ కటిరాయను పంజాబ్ గవర్నర్‌గా, కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. కాగా, ఇప్పటివరకూ ఈ బాధ్యతలు నిర్వహించిన పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కె.కైలాసనాథన్ నియమితులయ్యారు. ఈయన 1979వ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రధాని మోదీ గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. ఆ తర్వాత వచ్చిన సీఎంలకూ ఆయన ప్రధాన ముఖ్య కార్యదర్శిగానూ వ్యవహరించారు. మొత్తం 11 సార్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈయన పదవీ కాలాన్ని పొడిగించగా.. ఈ ఏడాది జూన్ 30తో పదవీకాలం పూర్తైంది. తాజాగా, ఆయన్ను పుదుచ్చేరి గవర్నర్‌గా నియమించింది.

# ముగిసిన లాల్‌దర్వాజ బోనాలు

➢ మొదటి పేజి తరువాయి

అలాగే చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, హరిబౌలి అక్కన్న మాదన్న దేవాలయం, గౌలిపుర భారతమాత అమ్మవారి ఆలయం, మీరాలం మండిలోని శ్రీ మహంకాళేశ్వర దేవాలయంతోపాటు ఉప్పుగూడ మహంకాళి ఆలయాల్లోనూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సింహవాహిని అమ్మవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్టువస్త్రాలు సమర్పించారు. హరిబౌలి అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారికి మంత్రి శ్రీధర్‌బాబు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌లతో కలిసి పట్టు వస్త్రాలు అందించారు. మీరాలం మండి మహంకాళేశ్వర అమ్మవారికి మంత్రి జూపల్లి కృష్ణారావు, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. సింహవాహిని అమ్మవారికి మంత్రులు శ్రీధర్‌బాబుతోపాటు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, లాల్‌దర్వాజా, మేకలబండ ప్రాంతంలో కొలువుదీరిన నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితరులు అక్కన్న మాదన్న, సింహవాహిని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

# మదనపల్లి ఘటనలో ముమ్మర దర్యాప్తు

➢ మొదటి పేజి తరువాయి

కేసులో సీఐ వలిబసును వీఆర్‌కు పంపారు. మరోవైపు మదనప్లలె సబ్ కలెక్టరేట్‌లో ఫైళ్ల దగ్ధం దర్యాప్తు ముమ్మరం చేశారు. మదనప్లలె వన్ టౌన్ సీఐ వలిబసు విధులు సరిగా నిర్వహించలేదని ఆయనపై చర్యలు తీసుకున్నారు. దాంతో సీఐ వలిబసును వీఆర్‌కు పంపుతూ జులై 24 ఆదేశాలు జారీ కావడం తెలిసిందే. ప్లాన్ ప్రకారమే ఫైళ్లను కాల్చారని, ప్రమాదవశాత్తు జరిగిన ఘటన కాదని పోలీసులు భావించడంతో వైసీపీ నేతలు అప్రమత్తమయ్యారు. ఏపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏ శశికాంత్‌పై నిఘా పెట్టిన పోలీసులు శనివారం, ఆదివారం రెండు రోజులపాటు హైదరాబాద్ అయ్యప్ప

సొసైటీలోని అతడి నివాసంలో సోదాలు నిర్వహించారు. శశికాంత్ నివాసం నుంచి దాదాపు నాలుగు పెట్టెల నిండా ఫైళ్లను పోలీసులు ఏపీకి తరలించినట్టు సమాచారం. అందులో కీలక పత్రాలు ఉంటాయని భావిస్తున్నారు. సీఐ రమేశ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సోదాలు జరిగాయి. ఈ ఘటనలో రెవెన్యూ సిబ్బంది పాత్ర ఉందా అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషాకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచారణ అధికారులు మదనప్లలెలోని ఆయన ఇంటికి వెళ్లి నోటీసులు అందించారు. నవాజ్ భాషా బెంగుళూరులో ఉండడంతో, నోటీసులు ఇచ్చిన విషయాన్ని కుటుంబసభ్యులు ఆయనకు ఫోన్ లో సమాచారం అందించారు. విచారణకు హాజరు కావాలని తెలిపారు. దగ్ధమైన్గ ÷ళ్లైలో చాలావరకు భూములకు సంబంధించినవేనని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. భూ అక్రమాలకు సంబంధించిన ఫైళ్లను కాల్చడం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అధికారులు అనుమాని స్తున్నారు.

## డిజిటల్ కరెన్సీ పైలట్ టెస్టింగ్

➢ మొదటి పేజి తరువాయి

పైలట్ టెస్టింగ్‌తో డిజిటల్ కరెన్సీ రంగంలో ముందంజలో ఉంది. ఈ నేపథ్యంలో 2026 నాటికి స్థూల దేశీయోత్పత్తిలో భారత్ డిజిటల్ ఎకానమీ 20 శాతానికి చేరుతుందని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సోమవారం తెలిపారు. ప్రస్తుతం ఇది జీడీపీలో 10 శాతంగా ఉందన్నారు. 2023-24కి సంబంధించిన రిపోర్ట్ ఆన్ మనీ అండ్ ఫైనాన్స్ పరిచయంలో, ఆర్థిక రంగంలో డిజిటలైజేషన్ తదుపరి తరం బ్యాంకింగ్‌కు మార్గం సుగమం చేస్తుందని గవర్నర్ ఉద్ఘాటించారు. ఈ నేపథ్యంలో డిజిటల్ విప్లవంలో భారత్ ముందంజలో ఉందని నివేదిక తెలిపింది. డిజిటల్ చెల్లింపులను వేగవంతం చేయడం ద్వారా దేశం ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే కాకుండా బయోమెట్రిక్ గుర్తింపు, యూన్గి÷డ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్, మొబైల్ కనెక్టివిటీ, డిజిటల్ లాకర్స్, డేటా షేరింగ్ రంగాల్లో దీని ప్రాముఖ్యత పెరిగిందని రిపోర్ట్ చెప్పింది. 2023లో భారతదేశంలో ఇంటర్నెట్ వ్యాప్తి 55 శాతంగా ఉంది. అయితే ఇటీవలి మూడేళ్లలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 199 మిలియన్లు పెరిగింది. భారతదేశంలో ఒక గిగాబైట్ (ఉః) డేటా ధర ప్రపంచంలోనే అతి తక్కువగా సగటున జీబీకి రూ.13.32గా ఉందని తెలిపింది.దీంతోపాటు ఓపెన్ క్రెడిట్ ఎనేబుల్‌మెంట్ నెట్‌వర్క్, డిజిటల్ కామర్స్ కోసం ఓపెన్ నెట్‌వర్క్ సౌకర్యవంత మైన రుణాల కోసం పబ్లిక్ టెక్నాలజీ ఎ÷-లాట్‌ఫారమ్ వంటి కార్యక్రమాలతో డిజిటల్ లెండింగ్ ఎకోసిస్టమ్ బలోపేతం అవుతోంది రిపోర్ట్ తెలిపింది. ఫైనాన్షియల్ టెక్నాలజీ కంపెనీలు బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్గ ÷నాన్షియల్ కంపెనీలతో (ఔఃఈఅ) లోన్ సర్వీస్ ప్రొవైడర్లుగా సహకరిస్తున్నాయని నివేదిక వెల్లడించింది. ఆ క్రమంలో డిజిటల్ రుణాలను సులభతరం చేయడానికి ప్లాట్‌ఫారమ్‌లను కూడా నిర్వహిస్తున్నారని స్పష్టం చేసింది. ఈ క్రమంలో అందుబాటు ధరల్లో ఆర్థిక సేవలను పొందేందుకు టెక్నాలజీ మరింత మెరుగు పడుతుందని గవర్నర్ అన్నారు. ఈ ఆవిష్కరణలన్నీ్గ ÷నాన్షియల్ మార్కెట్లను మరింత సమర్ధవంతంగా, సమీకృతం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఖీఃఎ తన 90 ఏళ్ల ప్రయాణం గురించి ప్రజలకు తెలియజేయడానికి ఐదు ఎపిసోడ్‌ల వెబ్ సిరీస్‌ను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఈ వెబ్ సిరీస్ దాదాపు మూడు గంటల పాటు ఉంటుంది. ఒక్కో ఎపిసోడ్ 25-30 నిమిషాలు ఉండనుంది. 1935లో ఏర్పాటైన ఆర్‌బీఐ ఈ ఏడాది ఏప్రిల్‌లో 90 ఏళ్లు పూర్తి చేసుకుంది. వీటిని జాతీయ టీవీ ఛానెల్‌లు ప్రసారం చేసే అవకాశముంది.

# తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం

మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌పై కేసు నమోదు

హైదరాబాద్,జూలై29( తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం జరిగిందని గుర్తించిన అధికారులు కేసు నమోదు చేసారు. కమర్షియల్ ట్యాక్స్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపులో అక్రమాలు జరిగాయని గుర్తించిన అధికారులు కేసు నమోదుచేశారు. ఈ కుంభకోణంలో మాజీ సీఎస్ సోమేష్‌కుమార్‌తో పాటు పలువురు కీలక పాత్ర పోషించారని కేసులు నమోదు చేశారు. ఈ కుంభకోణంలో వందకోట్ల వరకు అక్రమాలు జరిగినట్టు భావిస్తున్నారు. దాదాపు 75 కంపెనీలు ఇందులో భాగమై ఉన్నట్టు తేల్చారు. సాఫ్ట్‌వేర్ లో మార్పులు చేసి కుంభకోణానికి పాల్పడినట్టు ఫోరెన్సిక్ ఆడిట్‌లో తేలింది. ఇందులో తెలంగాణల బేవరేజెస్ కార్పొరేషన్ కూడా ఉందని సమాచారం. ఇందతా అప్పట్లో సీఎస్‌గా ఉన్న సోమేష్‌కుమార్ సూచనలతోనే ట్యాక్స్ పేమెంట్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు ఇతర చర్యలు తీసుకున్నారని అధికారులు గుర్తించారు. అందుకే ఈ కేసులో సోమేష్‌కుమార్‌తోపాటు ఐఐటీ హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, కమర్షియల్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, పిలాంటో టెక్నాలజీస్‌పై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో సోమేశ్‌కుమార్‌పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## రాచకొండ స్వయం శంభు లింగేశ్వర ఆలయంలో ఘనంగా పూజలు



మునుగోడు ప్రతినిధి,సంస్థాన్ నారాయణపురం,జులై 29 (తెలంగాణ గళం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర ఆలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు.అనంతరం రాచప్ప సమితి ఆధ్వర్యంలో చంద్రశేఖర ఆచారి,రాచకొండ కు వచ్చిన భక్తులకు, పర్యాటకులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాచప్పసమితి అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్,ఉపాధ్యక్షుడు కేశెట్టి దశరథ,రాజు రెడ్డి,కమల్,పూజారి శరత్చంద్ర,నల్లబోతు మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్ గా సుదగాని ఉదయ్ కిరణ్

ఆలేరు జులై 29 (నిజం చెపుతాం)



జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గా ఆలేరు నియోజకవర్గానికి చెందిన సుదగాని ఉదయ్ కిరణ్ ను నియమిస్తూ హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎన్సిఆర్సి జాతియ చైర్మన్ డాక్టర్ ఎం.వి.ఎల్ నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ లు నియామకపు ఉత్తర్వులు అందచేశారు.ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ కొంత మంది స్వార్ధపరులు సొంత లాభం కోసం చిన్నపిల్లలు తాగే పాల దగ్గరి నుండి ప్రాణాపాయ పరిస్థితులలో అందించే ఔషధాల వరకు అన్నిటిని కల్తీచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,మరో వైపు కార్పోరేట్ కంపెనీలు,బడా వ్యాపార సంస్థలు,హెూటళ్లు,రెస్టారెంట్ లు నిర్లక్ష్యంతో కాలం చెల్లిన నాణ్యత లేని వస్తువులను విక్రయిస్తున్నాయని ప్రతి రోజు పత్రికల్లో చూస్తూనే ఉన్నామని ఇలాంటి పరిస్థితులను అడ్డుకునేందుకు నేషనల్ కన్స్యూమర్ వైట్ కమిషన్ వినియోగదారులకు అండగా ఉంటుదని ఉదయ్ కిరణ్ తెలిపారు.చట్ట పరంగా తమ హక్కులను కాపాడుకునేందుకు అందరం కలిసికట్టుగా పోరాడి కల్తీభూతాన్ని తరిమి కోట్టాలని పిలుపు నిచ్చారు.తనకు ఈ బాధ్యతలను ఇచ్చిన ఎన్.సి.ఆర్.సి ఫౌండర్,జాతియ చైర్మన్ డాక్టర్ ఎం.వి.ఆర్ నాగేశ్వర రావు,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధ్యాయుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల తీరు మారాలి:-



మిర్యాలగూడ ప్రతినిధి జులై 29 (నిజం చెపుతాం) ఉపాధ్యాయుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల తీరు మారాలనీ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు,ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ లు కోరారు.ఆదివారం మిర్యాలగూడలో విలేఖర్లతో మాట్లాడుతూ విద్యార్థులు చేస్తున్న తప్పిదాలు సరిచేయాల్సిన తల్లిదండ్రులు పట్టించుకోకపోగా సరిచేసే క్రమంలో ఉపాద్యాయులు తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకించడం సరైంది కాదని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థుల వేషధారణ,వ్యవహార శైలి ఉపాద్యాయులను ఆందోళనకు గురిచేస్తోందనీ అన్నారు.విద్యార్దులను అటు తల్లిదండ్రులు ఇటు ఉపాద్యాయులు సంస్కరించకపోతే ఎవరు సంస్కరించాలని ప్రశ్నించారు.ఇప్పటికే విద్యార్థులు సంస్కారహీనులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరువంచ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు శిరీషను సస్పెండ్ చేయడం సరైంది కాదన్నారు.రెండు నెలల నుండి కటింగ్ విషయంలో హెచ్చరిస్తున్నా అటు తల్లిదండ్రులు ఇటు విద్యార్థులు పెడచెవిన పెట్టారనీ విద్యార్దులను సంస్కరించే ప్రయత్నం తప్ప మొరొకటికాదని అన్నారు.విద్యార్థుల తప్పిదాల విషయంలో తల్లిదండ్రులు ఆలోచించుకోవాలని,ప్రభుత్వం విద్యార్దులను సంస్కరించే విషయంలో ఉపాధ్యాయులకు సూచనలు చేయాలని కోరారు.సమావేశంలో ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,సురేందర్ రెడ్డి,శ్రీధర్,ముత్యాలు, మక్ల,జయరాజు,తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి

పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు ఉప్పల ఆంజనేయులు

సంస్థాన్ నారాయణపురం,జులై 29 (నిజంచేపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పర్యావరణ సమతుల్యాన్ని కాపాడండి చెట్లను పెంచండి అని పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఉప్పల ఆంజనేయులు ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.సోమవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలంటే గ్రామాలలో పట్టణాలలో చెట్లను అధిక సఖ్యలోపెంచలని ప్రయాణించే రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటాలని,రైతులు తమ బావుల వద్ద ఇళ్లలో చెట్లను అధిక సంఖ్యలో పెంచినట్లయితే సకాలంలో వర్షాలు కురుస్తాయని సకాలంలో రైతులకు పంటలు పండ్లు తాయని వాతావరణం అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు.

## వృద్ధులు అనాధలకు దుప్పట్లు పండ్లు పంపిణీ

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 29 (నిజం చెపుతాం)

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ లో ఈ రోజు అద్వీత ఫౌండేషన్ చైర్మెన్ మేరావత్ శివ నాయక్ ఆద్వర్యం లో నిరుపేదలకు మరియు అనాధలకు మరియు వృద్ధులకు అద్వీత ఫౌండేషన్ తరుపున గల రైల్వే స్టేషన్ బయట వున్న వృద్ధులకు పండ్లు మరియు పులిహోర ప్యాకెట్లు మరియు దుప్పట్లు ఇచ్చినారు మరియు రోడ్డుకు ఇరువైపుల వున్న వికలాంగులకు మరియు వృద్ధులకు కూడా పులిహోర ప్యాకెట్లు మరియు విద్యార్థులకు పుస్తకములు, హాస్పిటల్ వున్నవారికి ఆరోగ్యం కోసం పండ్లు పంచినారు. ఫౌండేషన్ అద్యక్షుడు మెరవత్ శివ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులగా సమాజం లో మెలగలంటే మానవ సేవ మాదవ సేవ అన్న లక్షం తో ముందుకు సాగాలని మరియు మిర్యాలగూడ సామాజిక నేతల సాహసహకారాలు తమ వంతు సహాయం ఈ లాంటి నిరుపేదలకు అందించవలసిందిగా కొరారు. ఆయన ఎప్పుడు ప్రజాసేవ లో వునటనని ఎవ్వరికీ ఎటువంటి సహాయం కావాలని తాను ముందుకు వస్తానని తనవంతు కృషి చేస్తానని అద్వీత ఫౌండేషన్ చైర్మెంట్ మరియు అధ్యక్షుడు అన్నారు. ఈ ఫౌండేషన్ సేవ కార్యక్రమం లో పాల్గొన్నవారు ఉప అధ్యక్షుడు పర్శనబోయిన సతీష్, ప్రధాన కార్యదర్శి పాతులోతు సురేశ్ నాయక్, జాయింట్ సెక్రెటరీ దిలీప్, ఎక్జిక్యూటివ్ మెంబర్స్ లింగంపెల్లి జగదీష్, మీరవత్ బీకోజీ, కుమార్, లింగంపేల్లి నాగరాజు, బంటు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మేరావత్ శివ నాయక్(అద్వీత ఫౌండేషన్ చైర్మెన్)సెల్: 9989251918, 9390205819,ఆఫీసు: 8297489962

## బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవిస్తే కఠిన చర్యలు - సిఐ నాగార్జున



మిర్యాలగూడ టూ - టౌన్ పి.ఎస్

మిర్యాలగూడ ప్రతినిధి జులై 29 (నిజం చెబుతాం)

- ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదు- బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై నిరంతర నిఘా- రాత్రి వేళల్లో రోడ్లపై హల్ చల్ చేస్తే చర్యలు తప్పవు- బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వండి.ఆదివారం రాత్రి మిర్యాలగూడ పట్టణ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తున్న 10 మంది ని గుర్తించి వారిపై కేసు నమోదు చేయడంతో పాటుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ లు, ట్రాఫిక్ ఎస్ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థి కి ఆర్థిక సహాయం అందించిన కత్రం ట్రస్ట్ యన్ ఆర్ ఐ శ్రీకాంత్ రెడ్డి



మోతె , జూలై 29 ( నిజం చెపుతాం ) మండల పరిధిలోని కూడలి తండ గ్రామ పంచాయితీ లో బానోతు వెంకన్న , విజయ దంపతుల కుమారుడు బానోతు సంజీవ నాయక్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ న్యూ ఢిల్లీలో ఈ సి ఈ లో మూడవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి కి అనంత గిరి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన కత్రం చారి టబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 2023 - 2024 సంవత్సరం కు సంబంధించి 50 వేల రూపాయలు అందజేసినారు , 2024 - 2025 విద్యా సంవత్సరం కు గాను 1 లక్ష 40 వేల రూపాయల చెక్కు ను కత్రం శ్రీకాంత్ రెడ్డి , అభిజ్ఞ శ్రీకాంత్ రెడ్డి లు అమెరికా నుండి పంపించారు ఇట్టి చెక్కును కత్రం ట్రస్ట్ సభ్యులు కిరణ్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా అందజేసినారు ఈ కార్యక్రమంలో కిష్టాపురం గ్రామ పెద్దలు , కూడలి గ్రామ మాజీ సర్పంచ్ పొనుగోటి నర్సింహ రావు , ఉపాద్యాయుడు సంగెం వీరయ్య , విద్యార్థి తల్లి తండ్రులు బానోతు వెంకన్న , విజయ , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## వికసిత్ భారత్ కాదు నిరాశ్ భారత్

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**



హుజూర్నగర్ జులై 29 (నిజం చెపుతాం)

భారత కమ్యూనిస్టు పార్టీ హుజూర్నగర్ మండల విస్తృత కౌన్సిల్ సమావేశం స్థానిక హనుమాన్ లింగయ్య భవన్లో సోమవారం నాడు జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ కాదని నిరాష్ భారత్ అని విమర్శించారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మికులకు,, నిరుపేదలకు ఎలాంటి ఉపయోగం లేదని ఆ బడ్జెట్ కేవలం కార్పొరేట్ శక్తులకి ఉపయోగపడుతుందని వారన్నారు. దేశానికి వెన్నుముక రైతన్న అని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా చెప్పుకుంటూ వచ్చింది అని మోడీ అనేక సందర్భాలలో రైతు ఆదాయాన్ని రెండింతలు చేస్తామని అనేక ప్రకటనలు చేశారు కానీ బడ్జెట్లో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. అనేక సంవత్సరాలు పోరాడి తెచ్చుకున్న వ్యవసాయ కార్మిక చట్టాన్ని ఉపాధి హామీ పథకానికి కనీసం బడ్జెట్ కేటాయించలేదని వారన్నారు. అనేక గ్రామాలలో విష జ్వరాలు వస్తున్నాయని గ్రామాలలో మౌలికవ సదుపాయాలు ఏర్పాటు చేసి, జిల్లా వ్యాప్తంగా మెడికల్ ఎమర్జెన్సీని ప్రకటించాలని జిల్లా అధికారులను వారు కోరారు. ఈ సమావేశానికి ముడం ధనరాజు రెడ్డి అధ్యక్ష వహించగా రాష్ట్ర సమితి సభ్యుడు ఎల్లావుల రాములు, సిపిఐ సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, కౌలు రైతుల కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, హుజూర్నగర్ పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు ఎల్లావుల రమేష్, దొంత గాని సత్యనారాయణ,, గోపన బోయిన వెంకటేశ్వర్లు, గుండా రమేష్, పట్టణ కార్యవర్గ సభ్యులు సోమ గాని కృష్ణ, జక్కుల రమేష్, జడ వెంకన్న, జక్కుల శ్రీను, బూరుగడ్డ శాఖా కార్యదర్శి చింతకాయల కనకయ్య, లకారం శాఖ కార్యదర్శి శ్యామ్ సన్, సింగారం కార్యదర్శి సెంబిరెడ్డి, ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ నాయకులు కామల్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చౌల్ల తండాలో వరి నాట్లు వేసి నిరసన తెలిపిన గిరిజనులు



తండాకు రహదారి వేయాలని గిరిజనుల డిమాండ్

తుంగతుర్తి ప్రతినిధి జులై 29 నిజం చెపుతాం

తమ తండాకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం వరి నాట్లు వేసి నిరసన తెలిపిన వైనం మండల పరిధిలోని రావుల పెల్లి ఆవాస గ్రామం చోవులతండాలో గిరిజనులు తమ నిరసనను తెలియజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే ఉన్న రోడ్డు బురదతో చిత్తడిగా మారుతుందని దీంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మండల కేంద్రానికి వెళ్లాలంటే వాహనాలు సైతం బురదలో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ విషయాన్ని గతంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యను పరిష్కరించలేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు స్పందించి గిరిజన తండాకు సీసీ రోడ్డు సౌకర్యము కల్పించాలని తండావాసులు కోరుతున్నారు

## పదవ తరగతి సర్టిఫికెట్లు జారిపోయినాయి

దొరికిన వారు సమాచార%శీ% ఇచ్చి సహాయం చేయగలరు

గరిడేపల్లి జూలై 29 (నిజం చెపుతాం)



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం ఎల్బీనగర్ గ్రామానికి చెందిన గుంటిపల్లి మహేంద్ర వర్మ తండ్రి మాలాద్రి వి పదవ తరగతి సర్టిఫికెట్లు ఆదివారం రోజు ఎల్బీనగర్ నుండి నేరేడుచర్లకు మోటారు సైకిల్ ట్యాంక్ కవర్లో పెట్టుకొని వెళుతుండగా జారిపోయినాయి. ఈ సర్టిఫికెట్లు దొరికిన వారు 7989112200 నెంబర్కు తెలియపరచగలరని కోరుకుంటున్నాము.

# కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుంది సిఐటియు




సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది

గరిడేపల్లి జూలై 29 (నిజం చెపుతాం)

కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే దేశ సమైక్యత సార్వభౌమత్వం సమగ్రత ప్రజాస్వామ్య హక్కుల కోసం సిఐటియు నిరంతరం పోరాటాలు చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజు స్థానిక గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామ సమీపంలోని ఎంబీఆర్ ఫంక్షన్ హాల్లో సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ సంస్థల విధానాల వల్ల చిన్న మధ్యతరగతి పరిశ్రమల యాజమాన్యాలు మరియు వేలాది మంది ఉద్యోగులు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ప్రజల హక్కులను కాలరాస్తున్నారనీ కోట్లాదిమంది శ్రామికులు తమ ఉపాధిని కోల్పోయి దేశంలో కోట్లాది కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేషన్ శక్తులకు అనుకూలంగా తయారుచేసిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని వారన్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, సంఘటిత అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు పని భద్రత అంగన్వాడి ఆశ ఐకెపి వివో ఏలు ఫీల్డ్ అసిస్టెంట్లఆటో కార్మికులకు కార్మిక చట్టాలను అమలు చేయాలని వారన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి కార్పొరేట్ విధానాలు మతోన్మాద విధానాల ప్రమాదాన్ని వ్యతిరేకిస్తూ మరిన్ని సమరశీల ఐక్య పోరాటాలకు సమర్థం కావాలని వారు అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు యాగలక్ష్మి, శీలం శ్రీను, ఎస్ రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్, అనంత ప్రకాష్, వట్టెపు సైదులు, ఎం ముత్యాలు, షేక్ రన్మియా, రామ్మూర్తి, జి సత్య%శీ%, బాలకృష్ణ, కొండ సైదులు, నాగరాజు, ముత్తయ్య, కే శ్రీను రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పరిస్థితి మెరుగుపర్చండి - బిసివై నేత శ్రీనివాసా యాదవ్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూలై 29..

నిజం చెపుతాం న్యూస్..

రామచంద్రపురం పట్టణంలోని 16 వ వార్డులో పారిశుధ్య పరిస్థితి అధ్వానంగా ఉందని,అందువల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని భారత చైతన్య యువజన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బర్ల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ...డ్రైనేజీ నీరు రోడ్డు పైకి చేరి అపరిశుభ్ర పరిస్థితి నెలకొందని అన్నారు.ఈ మార్గంలో జి. వి %డ%కె. బి. ఎం. స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని అన్నారు. ఈ సమస్య పై అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

# ఎల్ఈడి లైట్స్ తయారీ పై ఉచిత శిక్షణ



వినుకొండ రూరల్ జూలై 29 (నిజం చెపుతాం) శావల్యాపురం గ్రామంలోని పాత వెలుగు కార్యాలయ ఆవరణలో నాబార్డ్ వారి సహకారంతో నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎల్ఈడి బల్బ్సు మరియు అన్ని వెరైటీ ఎల్ఈడి లైట్స్ ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ సీఈవో యన్. భగవాన్ దాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాబార్డ్ వరకు గ్రామీణ ప్రాంతాలలో అందరు వ్యవసాయం పై ఆధారపడిజీవిస్తూ ఉంటారని అయితే వారికి సంవత్సరలో 6 నెలలు మాత్రమే పని ఉంటుందని మిగత 6 నెలలు ఖాళీగా ఉంటారని కనుక ఈ 6 నెలలు ఖాళీగా ఉన్న సమయంలో కుల, వర్గ బేధాలు లేకుండా ఇష్టం ఉన్న వారందరికీ వృత్తి పరమైన శిక్షణతో పాటు బ్యాంకు ఋణం ఇప్పించి యూనిట్ ఏర్పాటు చేపించి వారికీ అదనపు ఆదాయాన్ని కలిగించుటమే ఈ శిక్షణ యెక్క ఉద్దేశ్యం అన్నారు.ప్రస్తుతం శవాల్య పురం లోని 30 మంది ఎస్ హెచ్ జి మహిళలను ఈ శిక్షణ కోసం ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. మొత్తం 15 రోజులు శిక్షణ ఇవ్వబడుతుందని, ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకు శిక్షణ కొనసాగుతుందని అన్నారు.శిక్షణ అనంతరం 15 రోజులకుగాను 750 రూపాయలు వారి పర్సనల్ బ్యాంకు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయబడుతుందని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని, బ్యాంకు ద్వారా ఋణం ఇప్పించి యూనిట్ ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలియజేశారు. మార్కెటింగ్ చేయటలో కూడా మహిళలకు సూచనలు, సలహాలు ఇవ్వటం జరుగుతుందని ప్రతి ఒక్కరు సమయానికి ట్రైనింగ్ కు హాజరై ఈ శిక్షణ పూర్తి చేసు కోవాలని కోరారు. వెలుగు సిసి పి. ఖాజా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వయం ఉపాధికి ఇదో మంచి ట్రైనింగ్ అని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమయానికి ట్రైనింగ్ పూర్తి చెయ్యాలని, మార్కెటింగ్ చేయటలో వెలుగు సంస్థ తరుపున అన్నివిధాలా సహాయ సహకారం అందిస్తామన్నారు.

# జిల్లా ప్రగతికి ప్రజల సహకారం కావాలి



పార్వతీపురం, జూలై29(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాడానికి జిల్లా ప్రజల సహాయ సహకారాలు ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సెల్లార్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని సమస్యలతో మన దగ్గరకు వచ్చే దరఖాస్తుదారుల సమస్యను ఓపికతో వినాలని కలెక్టర్ అన్నారు. సమస్యను పరిష్కారించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎస్.సేధు మాధవన్, ఆర్డీవో కె. హేమలత తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 154 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అందిన అర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

లిపార్వతీపురం డివిజన్ పరిధిలో 25 మంది రైతు కుటుంబాలు కలిసి కర్షక మహర్షి వ్యవసాయ మరియు అనుబంధ ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం (లిమిటెడ్) గా ఏర్పడియున్నామని, మా యొక్క కుటుంబాల జీవనాధారం నిమిత్తం కెజిబివి బాలిక విద్యాలయాలకు పార్వతీపురం డివిజన్ పరిధి లో కూరగాయలు, పండ్లు, పాలు, చికెన్, గుడ్లు సరఫరా చేయుటకు అనుమతించి, మా యొక్క రైతు సంఘం కుటుంబాలకు జీవనాధారం కల్పించాలని కర్షక మహర్షి వ్యవసాయ మరియు అనుబంధ ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ప్రెసిడెంట్ బి.వెంకటరమణ అర్జీ అందజేశారు.

లిజియ్యమ్మవలస మండలం పెదబుడ్డిడి పంచాయితీ లో ఉపాధి హామీ పథకం అమలులో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయి లో విచారణ జరిపించి భాద్యులపై చర్యలు తీసుకోవాలని ఆర్.సత్యనారాయణ దరఖాస్తు చేశారు.

లికొమరాడ మండలం కొమరాడ గ్రామంలో అర్%డ%బి మెయిన్ రోడ్డు లో ఉన్నటువంటి కాలువలు మరియు వర్తకులు వేసినటువంటి షెడ్లను పరిశీలించి, అక్రమంగా వేసియున్నటువంటి షెడ్లను షాపులను వెంటనే తొలగించి, కాలువలో నీరు వెళ్లినట్లు, కాలువలు పైన ఎటువంటి షెడ్లు గాని షాపులు గాని లేకుండా పూర్తి పరిష్కారం చూపించాలని ఎస్.సింహాచలం కోరారు.

లిసీతానగరం మండలం జోగంపేట పేరెంట్స్ మా యొక్క పిల్లలు కస్తూరాభాగాంధీ హాస్టల్లో జోగంపేటలో చదువుతున్నారని, హాస్టల్లో భోజనం ఏమాత్రం రుచిగా గాని, తినడానికి అనుకూలంగా లేదని, భోజనంలో సుంకు పురుగులు మరియు తెల్లని పురుగులు ఉంటున్నాయని, కావున భోజనం రుచిగా తినడానికి అనుకూలంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని, గర్ల్స్ హాస్టల్ ఎదురుగా ఉన్న ఎస్టీ బాయ్స్ హాస్టల్ నుండి ఆడపిల్లలను డిస్టర్బ్ చేస్తున్నారని పేరెంట్స్ వినతి పత్రం సమర్పించారు.

లికురుపాం మండలం పెద్దగొత్తిలి పంచాయతీలో (అనంతపురం, పెద్ద సంతోషపురం, చిన్న సంతోషపురం) మొత్తం మూడు గ్రామాలు కలిపి 280 మంది జనాభా నివసిస్తున్నామని, మా పంచాయతీలో చిన్నపిల్లలు బాలింతలు ఉన్నారని, అనంతపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్ లేక ఇబ్బంది పడుతున్నామని రోజు కాలినడకతో కొలీశ అంగన్వాడి సెంటర్ కు పొలాలు గట్టుపై నుంచి వెళ్ళవలసి వస్తుందని, మా గ్రామంలో 10వ తరగతి వరకు చదువుకున్న తాడంగి.సునేమి ని అంగన్వాడీ టీచర్ గా నియమించి ఉపాధి కల్పించాలని గ్రామస్తులు కోరారు.

లిపార్వతీపురం మండలం పిన్నింటి రామినాయుడు వలస గ్రామానికి చెందిన టి.అప్పారావు తోటపల్లి బ్యారేజ్ నిర్వాహకులకు ఇచ్చిన ఇంటి స్థలం పైన కరెంట్ వైర్లు ఉన్నాయని, పై అధికారులు ఈ విషయంపై స్పందించడం లేదని, ఇంటి స్థలం పైనున్న కరెంటు వైర్లను తీసివేయుటకు తగు చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేశారు.

లిపాచిపెంట మండలం డోనిసర్రివలస గ్రామంలో సుమారు 15 సంవత్సరాల నుండి నివసిస్తున్నామని, గ్రామంలో పోడు భూములును ఐదు సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, అటవీ హక్కులు చట్టం ద్వారా మేము సాగు చేసుకుంటున్నా పోడు భూములకు సర్వే జరిపించి పట్టాలు మంజూరు చేయాలని ఎస్. లచ్చయ్య, ఇతరులు దరఖాస్తు అందజేశారు.

లికురుపాం మండలం సాకి గ్రామానికి చెందిన బిడ్డిక. వెంకట్రావు మా తండ్రి గారు మరణించిన కారణంగా మా తండ్రి గారి పేరు మీద ఉన్న జిరాయితి భూమిని నా పేరు మీద ఆన్లైన్ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 760మంది ముంపు ప్రాంత బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, 25 కే జీ ల బియ్యం అందజేసిన మంత్రి నిమ్మల

760మంది ముంపు ప్రాంత బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, 25 కే జీ ల బియ్యం అందజేసిన మంత్రి నిమ్మల.

ముంపుకు గురైన రైతులను ఆదుకుంటాం...



పోడూరు. జులై 29,నిజం న్యూస్ ప్రతినిధి. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం వద్దిపర్రు ముంపుప్రాంతాల్లో మూడు నుండి నాలుగు అడుగుల లోతు వరదనీటిలో రెండు కిలోమీటర్లు ట్రాక్టరు స్వయానా నడిపి, వరదనీటిలో నడచి బాధితులను పరామర్శించి, 25 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులను సోమవారం నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు సభలో మంత్రి మాట్లాడుతూ భద్రాచలం, ధవలేశ్వరం వరద ఉధృతి, నీటిమట్టం అంచనాలు ఎప్పటి కప్పుడు తెలుసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పరిశీలన చేస్తూ ఆయా జిల్లా కలెక్టర్లకు,జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీ చేసి సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నారని మంత్రి అన్నారు. మూడు రోజుల నుండి మంత్రుల బృంధాలు జిల్లాల వారీగా పర్యటించి బాధితులను పరామర్శించి, ప్రభుత్వ సాయాన్ని అందిస్తున్నామన్నారు. అధికార యంత్రాంగంతో రివ్యూ జరిపి సహాయక చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ఉదయం ఏడు గంటల నుండి రాత్రి పదకొండు గంటల వరకు వరద ప్రాంతాలతో అధికారులతో కలిసి పర్యటిస్తూ బాధితులకు సాయం అందిస్తూ, తక్షణ సహాయక కార్యక్రమాలు వేగవంతం చేస్తున్నామన్నారు. వరద తగ్గి యధాస్థితికి వచ్చేంతవరకు ప్రభుత్వ సహాయక కార్యక్రమాలు ఉంటాయని, ఎవరు ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు.వరద తగ్గిన తర్వాత నష్టం అంచనాలను వేసి ప్రతి ఎకరాకు సాయం అందిస్తామన్నారు. వద్దిపర్రు కలిసికట్టుగా ఐకమత్యంగా ఉంటుందని, ఈ గ్రామం అంటే నాకు చాలా ఇష్టమని మంత్రి అన్నారు. వద్దిపర్రు గోదావరికి ఆనుకుని ఉన్న గ్రామం కాదని కాని డ్రెన్లు వలన వరదనీరు వస్తుందని ముందుగా గ్రహించి ముందు జాగ్రత్తలు తీసుకున్నామని, ఈరోజు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. పశు వులను కూడా రక్షించాలని ఈ గ్రామానికి 10 టన్నుల పశువుల దాణా మంజూరు చేసామని, ఒక్కొక్క పశువుకు ఇరవై అయిదు కేజీలు చొప్పున దాణా పంపిణీ చేస్తామన్నారు. గత ప్రభుత్వం సివిల్ సప్లై శాఖ తనఖా పెట్టి రూ 34 వేల కోట్లు అప్పు తీసుకుందని, చివరకు రైతులను కూడా తాకట్టు పెట్టిన ఘనత జగన్ కే దగ్గుతుందన్నారు. చివరకు రైతులకు ధాన్యం రూ 1640 కోట్లు బకాయిలను పెట్టిందని, రైతన్నలు ఇబ్బంది పడకూడదని మొదటి విడతగా రూ 1000 కోట్లు నిధులను విడుదల చేసి, ధాన్యం బకాయిలు చెల్లిస్తున్నామన్నారు.ప్రజాస్వామ్యంలో ఇటువంటి వైఎస్ఆర్సిపి రాజకీయ నాయకులు అవసరమా అని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకేసారి పెన్షన్లను పెంచి, మూడు నెలలు ఏరియర్సు తో కలిపి పండుగ వాతావరణంలో జూలై ఒకటవ తేదీన రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. గ్రామంలో డ్రైనేజీలు,రహదారులు, వంతెనలు, చాలా సమస్యలు ప్రజలు దృష్టికి తీసుకు వచ్చారని, అయినా కూడా ఈ గ్రామంపై నాకు పూర్తి అవగాహన ఉందన్నారు. నిధులు కొరత ఉన్నను దశలవారీగా గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి అన్నారు.వరద బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సహాయ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ప్రతి మండల తహసీల్దారు, పోలీసు స్టేషన్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూములు పనిచేస్తున్నా యన్నారు.ఎవరికి ఏ అవసరం వచ్చినా తెలియజేస్తే తక్షణం అధికారుల బృందం వెనువెంటనే పరిష్కారం చూపుతాయని అయన అన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా డ్రైనేజీ ఇన్చార్జి ఇఇ పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, మండల వరద సహాయక ప్రత్యేక అధికారి కె.గంగాధర్, తహసీల్దారు బి.మురళీ కృష్ణ, యంపిడివో డి.సుహాసిని, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దారు అయితం సత్యనారాయణ, యంపిపి సబ్బిత సుమంగళి, గ్రామ సర్పంచి వడ్లపాటి రాజేంద్ర ప్రసాదు, నాయకులు పెనుమత్స రామ భద్రిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పెచ్చెట్టి బాబు,ఎంపీటీసీ విప్పర్తి శారద, గ్రామ టిడిపి అధ్యక్షులు శీలం శ్రీనివాసరావు, మేడిశెట్టి బుజ్జి,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, పెద్దఎత్తున భాదిత. ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించిన వినుకొండ జెనిత్ టౌన్ సిటీ బాధితులు



వినుకొండ జూలై 29 (నిజం చెపుతాం) వినుకొండ మండలం చీకటి గల పాలెం గ్రామం సమీపంలో భ్రమరా టౌన్షిప్ బాధితులకు న్యాయం చేయాలని వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులుకు సోమవారం బాధితులు వినతిపత్రం అందజేశారు. భ్రమరా సంక్షేమ సంఘం ఆదివారం సమావేశమై భ్రమరా మేనేజ్మెంట్ కు ఒప్పందంలో భాగంగా తమకు కల్పిస్తామన్న సౌకర్యాలు నాలుగో తారీఖు నాటికి పరిష్కరించలేక పోతే భ్రమరా ఆఫీసును క్లబ్ హౌస్ గా మార్చుకుంటామని ఆదివారం మేనేజ్మెంట్ కు డిమాండ్ నోటీసు అందజేశారు. ఈ ఇనేపథ్యంలో భ్రమరా బాధితులు సంఘం ఈరోజు స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కలిసి వినతి పత్రం అందజేసి సమస్యలను ఏ కరువు పెట్టగా స్పందించిన ఎమ్మెల్యే స్థానిక అధికారులకు ఫోన్ చేసి భ్రమరా టౌన్ షిప్ మౌలిక సమస్యలపై ఒక నివేదిక ఇచ్చి సంబంధిత సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇతర జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు కలిసి భ్రమరా టౌన్ షిప్ వారి మోసాలను అందరికీ తెలియజేసి ఇతర ప్రాంతాలైన మార్కాపురం అద్దంకి తదితర ప్రాంతాల్లో వీరి మోసాలకు బలి కావద్దని అందరికీ తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రెసిడెంట్ రజిని, వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు ట్రెజరర్ శ్రీనివాసరావు పారా లక్షయ్య తదితరులు పాల్గొన్నారు.

## అతి సార వ్యాధిపై అవగాహన సదస్సు

వినుకొండ రూరల్ జూలై 29 (నిజం చెపుతాం) ఏనుగు పాలెం గ్రామపంచాయతీ ఎం పి యు పి ఎస్ స్కూల్ నందు అతి సార వ్యాధిపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పీ హెచ్ సి డాక్టర్ రమణ నాయక్ మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం తీసుకునే ముందు సబ్బుతో చేతుల పరిశుభ్ర పడుకోవాలని, టాయిలెట్ కు వెళ్లి వచ్చిన తర్వాత చేతులు పరిశుభ్రంగా సబ్బుతో కడుకోవాలని, ఈగలు వాలిన ఆహార పదార్థాలు తీసుకోకూడదని, ఆకుకూరలు, కూరగాయలు వాడాలని ఏదైనా అతి సార వ్యాధి లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని అన్నారు. అదేవిధంగా మీ స్కూల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల రిసార్ట్స్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు , ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి చందు, ఏఎన్ఎం దేవిక, అంగన్వాడీ వర్కర్స్ కస్తూరి, యేసు నిత్య, ఆశ వర్కర్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. ఎలీషా, మురళీకృష్ణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మోడీ చెప్పే ..వికసిత భారత్ సాధ్యమా !

హైదరాబాద్, జూలై 29 ((నిజం చెపుతాం)

వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. ఇప్పుడు నీతి ఆయోగ్ సహా ఎక్కడ చూసినా ఇదే నినాదం సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు కూడా ఇదే నినాదం పట్టుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రకటించారు. రాష్ట్రాల సహకారంతో ముందుకు వెళతామని నీతి ఆయోగ్ సమావేశంలో ప్రకటించారు. నిజానికి ఏ ఒక్క విషయంలోనూ కేంద్రాని కి స్పష్టత లేదు. చంద్రబాబు కూడా ఎపికి నిధులు అందితే చాలని మిన్నకున్నారు. అలాగే బీహార్ సిఎం నితీశ్ కుమార్ కూడా అదే తోవలో ఉన్నారు. కానీ దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఈ ఇద్దరూ గుర్తించడం లేదు. బడ్జెట్‌కు ముందే అనేక అంశాలపై చర్చించివుంటే సమస్యలు కొన్నయినా కొలిక్కి వచ్చేవి. మధ్యతరగతి ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై నీతి ఆయోగ్‌లో చర్చించలేదు. నిరుద్యోగంపై చర్చించలేదు. జిఎస్టీ భారాలపై చర్చించలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ భారాలపై చర్చించలేదు. మరి నీతి ఆయోగ్‌లో చర్చించిందేమో చెప్పాలి. మధ్యతరగతి ప్రజలు ఒక్క ఫ్లాట్ కొనుక్కోవాలంటే జిఎస్టీ కనీసం ఏడెనిమిది నుంచి పది పన్నెండు లక్షలు కట్టాల్సి వస్తుంది. ఇంతగా పన్నులు విధించడం ఎంతవరకు సమంజసమో చంద్రబాబు పరిశీలించి కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. అలాగే హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరోన్స్‌లపైనా ఆరేడు శాతం వరకు జిఎస్టీ వసూలు చేయడం దారుణం. పన్నులన్నీ కేవలం సంపన్నులే కడుతున్నారన్న దురాలోచన సరికాదు. ఈ వ్యవహారంలో చర్చ జరగాలి. ఇందుకు మద్దతు ఇస్తున్న పార్టీలు చర్చించాలి. వికసిత భారత్ పేరుతో గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నది నినాదాలకే పరిమితం అయ్యింది. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. 30 కోట్‌అల మందిని పేదరికం నుంచి బయటపేసామని ప్రచారం చేసుకోవడం ప్రజలను వంచించడం ససరికాదు. 3కోట్ల మందికి ఇల్లు కట్టిస్తామని ప్రకటించడం కూడా సరికాదు. ఇండ్లు కొనుక్కునేలా పరిస్థితులు కల్పించాలి. ప్రజల కొనుగోలు చెందినప్పుడే గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతుందని గుర్తించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. ధరల పెరుగుదలను పట్టించుకోవడం లేదు. నిరుద్యోగాన్ని పట్టించుకోవడం లేదు. మరింత పట్టుదలగా పనిచేస్తానంటున్న ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి ఇద్దరూ క్షేత్రస్థాయిలో ఒక్కో అంశంపై గ్రామాలవారీగా చర్చలో పాల్గొనాలి. అప్పుడు అసలు నిజాలు తెలుస్తాయి. ఢిల్లీలో కూర్చుని పథకాలు చేయడం, వాటిని ప్రజలపై రుద్దడం సరికాదు. అందుకే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటు న్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజిస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు.

# ఆంధ్ర రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలంటే కేంద్రం నుండి ఎక్కువ సాయం అందించాలి

- **రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది**
- **ప్రస్తుతం బడ్జెట్ లో కేటాయించిన నిధుల కంటే ఎక్కువ కేటాయింపులు అవసరం**
- **ప్రస్తుతం ఇచ్చిన నిధులు ప్రత్యేక కేటాయింపులేమి కావు.. విభజన చట్టం ప్రకారం కేంద్రం చేయాల్సిన సాయమే**
- **పార్లమెంట్లో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు**

నరసరావుపేట రూరల్, (నిజం చెపుతాం)

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ఎంతో దెబ్బతిన్నదని రాష్ట్రాన్ని పునర్నిర్మించాలంటే ఎక్కువ సహకారం అవసరం ఉందని, ప్రస్తుతం టిడిపి ఎన్డీఏలో భాగమే కాబట్టి వచ్చే ఐదు ఏళ్లలో ఎక్కువ నిధులు కేటాయించి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించేందుకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలని టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. 2014లో రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించారని, అప్పటినుంచి రాష్ట్రం కోలుకోలేని పరిస్థితిలో ఉందని, రాష్ట్రం ప్రస్తుతం అప్పుల్లో కూరుకు పోయి ఉందని అన్నారు. విభజన చట్టాన్ని తయారు చేసిన కాంగ్రెస్ ఏపీకి చట్టంలో ఇచ్చిన హామీల గురించి మర్చిపోయి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఏపీని అశాస్త్రీయంగా విభజించారని, ఏపీ విభజన చట్టంలోని హామీల ప్రకారమే నిర్మలా సీతారామన్ అమరావతి, పోలవరానికి కేటాయింపులు జరిపారని అన్నారు.

విభజనచట్టంలోని సెక్షన్ 94లోనే అమరావతి నిర్మాణానికి కేంద్రం ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలని ఉంది. విభజన చట్టంలోని సెక్షన్ 19లో పోలవరం నిర్మాణం బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేశారు.

పారిశ్రామికాభివృద్ధికి సెక్షన్ 94(1), వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) ప్రకారం నిధులు కేటాయించాలని విభజన చట్టంలోనే పేర్కొన్న విషయాన్న ప్రతిపక్షాలు విస్మరించడం తగదని,

సమాఖ్య స్ఫూర్తితోనే ఏపీకి కేంద్ర బడ్జెట్ లో నిధులను కేటాయించారని అన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు దాదాపుగా పరిశ్రమలన్నీ తెలంగాణ రాష్ట్రంలోని ఉండిపోయాయి, ఆంధ్ర రాష్ట్రం పారిశ్రామికంగా వెనకబడిపోయింది, ఈ నేపథ్యంలో ఎక్కువ నిధులు కేటాయించాల్సి ఉందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనక బండి ప్రాంతాలు అభివృద్ధి కూడా విభజన హామీలు ఉన్నదేనని అన్నారు. అన్యాయంగా ఆంధ్ర రాష్ట్రాన్ని విభజన చేసినప్పుడు మొదటి అసెంబ్లీ సమావేశాలు నాటికి రూ. 24000కోట్ల ఆర్థిక లోటు ఉంటే అది కాస్తా 2024 నాటికి రూ.9.74 లక్షల కోట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కేటాయించిన నిధులు కూడా సమర్థవంతంగా వాడాల్సిన పరిస్థితి ఉందని, సంక్షేమానికి అభివృద్ధికి సమానంగా నిధులు వాడకం జరగలేదని అన్నారు.

గత టిడిపి హయాంలో జలవనరులశాఖలో 47వేల కోట్లు ఖర్చు చేస్తే 2019-24మధ్యలో కేవలం 20వేల కోట్లే ఖర్చు చేశారు. రహదారుల నిర్మాణానికి గత టిడిపి హయాంలో రూ. 8800కోట్లు ఖర్చు చేస్తే జగన్ మయాంలో రూ.1350కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు పెట్టామన్నదే ముఖ్యం...అనవసర ఖర్చులు పెట్టి రాష్ట్రాన్ని జగన్ అప్పుల కుప్పగా మార్చారు. ఇప్పటికైనా మా రాష్ట్రానికి నిధులు కేటాయించి అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ హార్వర్డ్, కేంబ్రిడ్జిలలో చదవలేదంటూ ప్రతిపక్షాలు ఎద్దేవా చేస్తున్నాయి, వారికి ఒకటే చెప్పాలనుకుంటున్నా కామరాజర్ ఏమీ చదువుకోకపోయినా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి ఆదర్శ నేతగా ఎదిగారు...చదువుకు, నాయకత్వానికి సంబంధం లేదన్న విషయం ప్రతిపక్షాలు గుర్తుపెట్టుకోవాలి, ఎన్ డి ఏ ప్రభుత్వానికి వచ్చిన ఢోకా లేదు, మూడోసారి ప్రధాని అయిన మోదీకి అభినందనలు వరుసగా 6వ సారి బడ్జెట్ ను నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టడం హర్షణీయం అని అన్నారు.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మానవ హక్కులు పీహెచ్సీలు రోగులకు హక్కులపై అవగాహన




ఖమ్మం జిల్లా కల్లూరు మండలం (నిజం చెప్తా న్యూస్ సత్తుపల్లి కాంసెన్సీ) ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు ఉన్నటువంటి హక్కులు కలిగినటువంటి బోర్డును ప్రభుత్వం ద్వారా ఆసుపత్రి సిబ్బంది ఏర్పాటు చేయాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు తెలియజేయడం జరిగినది. 2018 సంవత్సరంలో జాతీయ హ్యూమన్ రైట్స్ కమిషన్ వారు జాతీయ కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖకు రోగులకు ఉన్నటువంటి హక్కులను తెలియజేయడం జరిగినది ఈ యొక్క అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షురాలు శ్రీమతి ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ తెల్లూరి చిన్న ఏసు తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ మహేంద్ర నాథ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆదూరి మని ఖమ్మం జిల్లా కన్వీనర్ చిల్లు ముంత వెంకటేశ్వర ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కువ్వారపు విజయరావు, ఖమ్మం జిల్లా కోఆప్షన్ సభ్యులు ఆ దూరి కృష్ణవేణి, తల్లాడ మండల అధ్యక్షురాలు గంజాయి కుమారి మరియు డాక్టర్స్ వారి సిబ్బందిని మర్యాదపూర్వకముగా కలిసినారు

## నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన గుండాల స్థానిక ప్రజా ప్రతినిధులు

**- గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**



(నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి జులై 29 సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల సచివాలయ పరిధిలోని పాత గుండాల గ్రామంలో అంగన్వాడి కార్యాలయంలో వరద బాధితులకు ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులను, గుండాల స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పంచడం జరిగింది. గుండాల గ్రామంలో నివసిస్తున్న 113 మంది లబ్దిదారులకు, ఒక్కొక్కరికి ప్రభుత్వం 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక లీటర్ వంటనూనె ప్యాకెట్ ను ఇవ్వగా ఈ నిత్యవసర సరుకులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రతి లబ్ధిదారునికి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుండి సీతాలక్ష్మి,గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవీంద్ర, అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సచివాలయ పోలీస్ శాంతి, మరియు సచివాలయ సిబ్బంది స్థానిక లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా జన్మదిన వేడుకల



టేకులపల్లి జూలై 29 ( నిజం చెబుతాం న్యూస్)టేకులపల్లి సింగరేణి హైటెక్ కాలనీ లో సింగరేణి సంస్థ చైర్మన్%డ%మ్యానేజి%శీ%గ్ డైరెక్టర్ ఎన్.బలరాం,ఐ.ఆర్.యస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఇల్లందు ఏరియా సింగరేణి జీఎం. జాన్ ఆనంద్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు .ఎన్.బలరాం,ఐ.ఆర్.యస్ సింగరేణి సంస్థ సి%డ%యండి గా బాధ్యతలు తీసుకున్న తరువాత ,వారు బొగ్గు ఉత్పత్తిలో, ఉత్పాదక, రవాణా లో గత ఆర్థిక సంవత్సరం 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేదించుటలో వారి కృషి ఎంతో ఉందని, సింగరేణి సంస్థను అభివృధిపథంలో నడిపిస్తూ అధికారుల, ఉద్యోగుల మన్ననలు పొందుతూ సింగరేణి సంస్థ ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తూ, మరోవైపు కార్మికులకు సంక్షేమంకు పెద్దపీట వేస్తూన్న మన సంస్థ సి%డ%యండి యాన్.బలరాం , రెగ్యులర్ కార్మికుల , ఒప్పంద కార్మికుల కుటుంబాలకు బ్యాంకు అధికారులతో మాట్లాడి నూతన ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారని, అదే విధంగా వారికీ పర్యావరణం పై ఎంతో మక్కువ ఉన్న వ్యక్తి, వారు సుమారుగా 19 వేల మొక్కలను స్వయంగా నాటారని, వారిని ట్రీ మాన్ ఆఫ్ తెలంగాణా అని పిలుస్తారన్నారు. వారి జన్మదిన%శీ% సందర్భంగా ఈ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, వారికీ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి వారు మొక్కలు నాటి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజియం(ఫారెస్ట్రీ) హరినారాయణ, డి.వై.పి.యం కృష్ణ, వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపా అధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు ఇతర అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## భద్రాచలం ప్రాంత అభివృద్ధికై మహబూబాబాద్ పార్లమెంట్



**- అభ్యర్థి పోరికబలరాం నాయక్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సాంబశివరావు జులై 29 (నిజం చెబుతాం న్యూస్) భద్రాచలం దక్షిణ భారతదేశంలోనే రెండో అయోధ్యగా ప్రసిద్ధిగాంచినటువంటి భద్రాచల పుణ్యక్షేత్రానికి నిధులు ఇచ్చి పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి పరిచే విధంగామరియు ఎప్పుడో నిర్మితమైన కరకట్టలు బలహీనపడి, భద్రాచల ప్రాంతం వరదలకు బాహ్య ప్రపంచంతో సత్సంబంధాలు తెగిపోయి ఆదివాసి కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్నటువంటి తరుణంలోకేంద్ర ప్రభుత్వం భద్రాచలానికి భద్రాచల కరకట్ట 25 కిలోమీటర్ల నిర్మితమయ్యే విధంగా ప్రత్యేక గ్రాండ్ ఇప్పించవలసిందిగా కేంద్ర మాజీ మంత్రివర్యులు ప్రస్తుత మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పార్లమెంట్లో సమావేశంలో భద్రాచల ప్రాంతం గురించి ప్రస్తావించటం జరిగింది,

## వాగ్దానాన్నిటిని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డిమాండ్**

(నిజం చెబుతాం న్యూస్) జులై 29భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సాంబశివరావు భద్రాచలం.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పలు వాగ్దానాలు చేసింది ఏడు నెలలు గడిచిపోయిన అమలుకు చర్యలు కనబడడం లేదు కనుక ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టాలని సోమవారం భద్రాచలం సిపిఐఎం ఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో పోస్టల్ ఆవిష్కరించారు.అనంతరం సిపిఐ ఎంఎల్.మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగారెడ్డి మాట్లాడుతూ,ముఖ్యంగా వరద బాధితులని ఆదుకోవాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం పట్టించి, జాబ్ కేలండర్ విడుదల చేయాలని, పోడు సాగుదారులందరికి పట్టాలు సాగు హక్కు పత్రాలు కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని, అర్హులైన పేదలకు ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, రైతాంగ రుణాలను రద్దు చేయడంతో పాటు వారికి కొత్త రుణాలు ఇవ్వాలని, పంట బీమా పథకం జూలై ఆగస్టు నెలలోనే అమలు చేయాలని, వాస్తవ సాగుదారులకి రైతు భరోసా అందించాలి 20 ఎకరాల లోపు ఉన్నవారిని, ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని, అలాగే కౌలు రైతులకు గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి సమస్యలను తక్షణమే పూర్తిగా పరిష్కరించాలని వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన 12,000 ఆసరా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని దీనిని కూడా జీవన వ్యాయానికి అనుగుణంగా పెంచాలని, నిర్మాణ రంగ కార్మికులు ఇతర అసంఘటిత కార్మికులకు కూడా ఆశ్ర పథకాన్ని అమలు చేయాలని, స్కాలర్షిప్ ఫీజు రివర్స్ విడుదల చేయాలని, ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆగస్టు ఒకటిన తాసిల్దార్ కార్యాలయం ఎదుట జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ఎనిమిదో తారీఖున నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. సమాచారం నిమిత్తం వేసిన పోస్టర్లు లను భద్రాచలంలోని అశోక్ నగర్ గల పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు కేఈ టిసిహెచ్ఈఎల్ ఏకల్పన. డివిజన్ నాయకులు కొండా చరణ్, మునిగల శివ ప్రశాంత్, సాయన్న,మహేశ్వరి, దుర్గ భవాని, కుమారి, వన్నాల రవికుమార్, స్వాతి, సుహాసిని, రేవతి, కృష్ణవేణి, జయమ్మ, షకీరా, రమాదేవి, మానస, వరలక్ష్మి, ఫిర్దోస్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కంపెనీ ఇల్లందు ఏరియా హస్పిటల్ డివైసీఎంఓ నూతనంగా భాద్యతలు చేపట్టిన నర్సింహరావును సన్మానించిన ఎఐటియుసి ప్రతినిధి బృందం



ఇల్లందు 29 జూలై ని(జం న్యూస్)ఇల్లందు ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఆద్వర్యంలో ప్రతినిధి బృందం సింగరేణి ఏరియా హస్పిటల్ ను సందర్శించడం జరిగింది ఈసందర్భంగా ఇటీవల బదిలీపై ఇల్లందు ఏరియా కు డాక్టర్ నర్సింహరావు రావడం జరిగింది వారు ఇల్లందు ఏరియా హస్పిటల్ డివైసీఎంఓ గా భాద్యతలు చేపట్టారు ఈనేపథ్యంలో ఎఐటియుసి ప్రతినిధి బృందం నర్సింహరావు గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈసందర్భంగా వారికి నాయకులు శాలువా తొ ఘనంగా సన్మానించడం జరిగింది ఈసందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ లు హస్పిటల్ నందు కొన్ని సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు ఈసందర్భంగా నూతన భాద్యతలు చేపట్టిన డివైసీఎంఓ పూర్తి స్థాయిలో సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హమీ ఇచ్చారు అని వారు తెలిపారు కార్యక్రమంలో బ్రాంచ్ సహయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ జీఎం ఆఫీస్ ఫిట్ సహయ కార్యదర్శి అజ్మీరా కిషోర్ ఫిట్ అనీత సహయ కార్యదర్శి షేక్ చాంద్ పాష విజయ తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి మాత ప్రియ పుత్రుడు బలరాం నాయక్ జన్మదిన వేడుకలు

**- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ జూలై 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా పికెఓసి-2 సైట్ ఆఫీస్ ప్రాంగణంలో సింగరేణి కాలరీస్ చైర్మెన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి జన్మ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి పికేఓసియ-2 నందు పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఎన్.బలరాం నాయక్ బహుముఖ ప్రజ్ఞాశాలి మరియు ఎంతో దూరదృష్టిగలవారు. సింగరేణి సంస్థ చైర్మెన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించింది మొదలు వారు సంస్థ పురోభివృద్ధికి విప్లవాత్మకమైన ప్రణాళికలకు శ్రీకారం చుట్టడ%శీ% ద్వారా బొగ్గు ఉత్పత్తిలో మరియు ఉత్పాదకత, రవాణాలో గత ఆర్థిక సంవత్సరపు 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని సాధించడంలో ప్రధాన పాత్ర పోషించారనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. వారు సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి కూడా ఎంతో సహకరిస్తున్నారు. సింగరేణి ఉద్యోగులకే కాక ఒప్పంద కార్మిక కుటుంబాలకు మేలు జరిగేలా బ్యాంక్ అధికారులతో మాట్లాడి నూతన ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించడం వారి గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం. అలాగే ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో వృక్షాలకే ప్రధాన భూమిక అని మానస వాచా అని నమ్మిన సింగరేణి కాలరీస్ చైర్మెన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ ప్రసంగించిన చెట్లను పెంచి మొక్కలను నాట%శీ%దని ఉద్యోగులకు, అధికారులకు, కాంట్రాక్ట్ కార్మికులకు సందేశం ఇవ్వడమే కాక తాను కూడా ఆ ఆ ఏరియాల పర్యటనల సందర్భంగా తప్పని సరిగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. గత సంవత్సరం ఒక్క మణుగూరు ఏరియాలోనే ఎంతో ఉత్సాహంగా స్వయంగా 700 మొక్కలు నాటడం విశేషం. ఇప్పటివరకు దాదాపు 19,000 మొక్కలను స్వయంగా నాటి అందరి చేత ప్రకృతి మాత పుత్రుడిగా ఎనలేని ప్రశంసలను, ఘనకీర్తిని సొంతం చేసుకొని ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ గా పేరు పొందడం ఎంతో అభినందనీయం. అనుక్షణం ఎంతో బిజీ షెడ్యూల్ తో గడిపే చైర్మెన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ హరిత వికాసానికి అంకితమవ్వడం మనందరికీ ఎంతో స్ఫూర్తిదాయకం. వారి స్ఫూర్తితో మనమంతా ఉన్న వృక్షాలకు హాని చేయకుండా మరిన్ని మొక్కలు నాటుతు, వాటిని పరిరక్షించేందుకు కృషి చేయాలి. నిత్య కృషీవలుడు,నిరాడంబరుడు గొప్ప మనసున్న మహామనిషి, సేవా, సహాయం అనే పదాలకు నిలువెత్తు రూపమైన మన సి %డ% ఎండి జన్మ దినాన్ని మనమందరం ఒక పండుగలా జరుపుకోవడం ఎంతో సంతోషదాయకం అని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ కొనియాడారు. .అనంతరం సిఎంఓఏఐ అధ్యక్షుడు %డ% పికేఓస్సి ప్రాజెక్ట్ అధికారి టి లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ.. 2023-24 సంవత్సరంలో మనమందరి లక్ష్యము, స్వప్నము 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి. అంతటి లక్ష్యాన్ని కూడా మనమందరం సునాయాసంగా సాధించగలిగామంటే అందుకు ప్రధాన కారణం సి%డ% ఎండి ఎన్. బలరాం నాయక్ సమర్ధవంతం దిశ నిర్దేశం అనటంలో ఎలాంటి సందేహం లేదు. వారి సారధ్యంలో భవిష్యత్తులో ఎంతటి భారీ లక్ష్యానైనా ఆత్మవిశ్వాసంతో తప్పక సాధించగలమని హర్షధ్వానాల మధ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతుల మీదుగా చైర్మెన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ జన్మదిన కేక్ ను కట్ చేయడం జరిగింది. అనంతరం పికేఓసిన కొత్త సైట్ ఆఫీస్ ప్రాంగణంలో అధికారులు, ఉద్యోగులు భారీ యెత్తున మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజిఎం(సివిల్) డి వెంకటేశ్వర్లు, పిఓ %-% కేపియూజి వీరభద్ర రావు సిఎంఓఏఐ అధ్యక్షుడు %డ% పిఓ %-%పికేఓస్సి టి లక్ష్మీపతి గౌడ్ డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ డిజిఎం(ఐఈ) కే వెంకట్ రావు డిజిఎం(కేసిహెచ్పి) మధన్ నాయక్ డిజిఎం(పర్చేస్) శ్రీనివాసమూర్తి డిజిఎం(ఫైనాన్స్) అనురాధా ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసిశ వీరభద్రుడు సీనియర్ సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్ ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణం రాజు మణుగూరు ఏరియా సిఎంఓఏఐ అధ్యక్షులు కే. కృష్ణ మూర్తి సీనియర్ పర్సనల్ అధికారి ఎండి మదార్ సాహెబ్ ఐటిక మేనేజర్ సాయిల సురేశ్ ,ఎస్ఈ సతీశ్ ఇతర అధికారులు,కాంట్రాక్ట్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**- మణుగూరు ఆదివాసీ జేఏసీ పిలుపు**

**- ఆదివాసీల సాంస్కృతి, సంప్రదాయ కార్యక్రమాలతో భారీ ప్రదర్శన**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ జులై 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలో.. ఆదివాసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించుటకు ఆదివాసీ ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, జనరల్ సంఘాలు, మహిళా సంఘాలు, ఆదివాసీ నాయకులు, రాజకీయవేత్తలు, మొదలగు ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి హెడ్ క్వార్టర్ అయినటువంటి మణుగూరు మండలంలోని, ప్రతి ఒక్క గూడెం నుండి గ్రామ గ్రామాల్లో భారీ ఎత్తున ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరపాలని, ముఖ్యంగా మండల కేంద్రమైన మణుగూరులోని ఆదివాసీలంతా ఒక్కటిగా ఈ ఒక్క పండుగను జరుపుకోవాలని పలు అఖిలపక్ష ఆదివాసీ సంఘాలు కలిసి, మణుగూరు ఆదివాసీ జేఏసీ ని ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ ప్రపంచ దినోత్సవాన్ని నిర్వహించాలని అందుకు ఆదివాసీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దినోత్సవం కు ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గం కు సంబంధించి, ఆదివాసీలు., ఆదివాసీ ఉద్యోగస్తులు., సొసైటీలు., కాంట్రాక్టర్లు., మొదలగు అతిరథ మహాశయులు అందరూ కూడా జాతి ఐక్యతను ఒక్కటి చేస్తూ.. అందరి మద్దతు తెలుపుతూ.. పలు చందాలు, డొనేటర్సు దారులు, ఈ యొక్క ఆదివాసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని తీర్మానించుకోవడమైనది. ఆదివాసీ యొక్క సంప్రదాయాలు.. సంస్కృతి, నృత్యాలతో కొమురం భీం ఆశయ సాధనకై హక్కులకై జల్ జంగిల్ జమీన్ హమారా నినాదంతో భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ.. మణుగూరు అంబేద్కర్ సెంటర్లో గల కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలతో సత్కరించుకొని, జండా ఆవిష్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీలంతా కూడా ప్రతి గ్రామాల నుండి ఎక్కువ సంఖ్యలో హాజరై ఈ యొక్క ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జయప్రదం చేయవలసిందిగా మణుగూరు ఆదివాసీ జేఏసీ పిలుపునివ్వడం జరిగింది.



## నాణ్యత రహిత వస్తువులు అమ్మడమే లక్ష్యం

**- పది రోజుల్లోనే మూడు మోటర్లు మార్చిన వైనం**

**- అమాయక గిరిజనలే పెట్టుబడి ఆదాయం**

**- ప్రజలను మోసగిస్తున్న ఎలక్ట్రికల్ షాప్ యాజమాన్యంపై చర్యలు ఉండవా....?**

**- ఎవడు ఎటు పోతే నాకేంటి నా దారి డూప్లికేట్ దారి నన్ను ఆపేదెవరు అధిక ఆదాయమే లక్ష్యంగా నాణ్యత రహిత వస్తువులను సామాన్య గిరిజనులను అమ్ముతూ అధిక లాభాలను అర్జిస్తున్న ఎలక్ట్రికల్ షాప్ యాజమాని పై చర్యలు ఉండవా అని మండల ప్రజలు ఉన్నత స్థాయి అధికారులను ప్రశ్నిస్తున్నారు.**

టేకులపల్లి జూలై 29 ( నిజం చెబుతాం న్యూస్):మండలంలో ఓ ఎలక్ట్రికల్ షాప్ యాజమాని దందా అంతా కాదు ఇంత కాదు సామాన్య ప్రజలు ఎంతో నష్టపోయేంత నేను అమ్మే వస్తువు డూప్లికేట్ అయితే నన్ను ఎవరు ఏం చేస్తారు అని ధీమా వ్యక్తం చేస్తున్న ఎలక్ట్రిషన్ యాజమాని. మండల ప్రజలు నష్టపోయిన బాధితులు మాత్రం అధికార యంత్రంగంపై ఎలక్ట్రికల్ షాప్ యాజమాని పై మండిపడుతున్నారు. ఒక్క కూలర్ మోటారు పది రోజుల్లోనే మూడుసార్లు మార్చారని ఆ కూలర్ మోటర్ ధర 800 మాత్రమే కానీ నా దగ్గర తీసుకుంది 2000 రూపాయలు అది కూడా సక్రమంగా పనిచేయకుండా పది రోజుల్లోనే మూడు మోటర్లు మార్చారని మూడోసారి వెళ్ళినప్పుడు మీ మెకానిక్ ని తీసుకుని రమ్మని నాకు తిరిగి డబ్బులు చెల్లించకుండా దబాయిస్తున్నాడని ఆ వ్యక్తి ఆరోపిస్తూ తన బాధని వ్యక్తం చేశారు. ఎవరికి చెప్పుకోవాలో ఎక్కడ చెప్పుకోవాలో కూడా తెలియని అమాయక గిరిజనులు వేల రూపాయలు నష్టపోతున్నారని మండల ప్రజలు తమ వాదనలను వినిపిస్తున్నారు. గంట గంటకు మనిషి మనిషికి రేటు మారుస్తున్నారని అందినంత దోచుకుంటున్నారని మండల ప్రజలు ఆ ఎలక్ట్రిషన్ షాప్ యాజమాని పై మండిపడుతున్నారు. ఎంతకాలం మోసపోతూ ఉండాలని అధికార యంత్రాంగం ఎందుకు దృష్టి సారించడం లేదని వారి ఆగడాలను ఆపేది ఎవరని మండల ప్రజలు అధికార యంత్రంగాని ప్రశ్నిస్తున్నారు. జీరో దందా చేస్తూ అటు ప్రభుత్వాన్ని మోసగిస్తున్నాడని ఇటు ప్రజలను ఇబ్బందికరంగా మారాడని ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. ఒక్క రోజే ఒక వస్తువుని ఒకే వ్యక్తికి వేరువేరు ధరలతో విక్రయిస్తున్నాడని అది గమనించిన బాధితుడు జీఎస్టి బిల్లు అడిగితే బిల్లు ఇవ్వకుండా రెండోసారి తీసుకున్న వస్తువుపై కొంత ధరను తగ్గించి రసీదు పై కనీసం తేదీ వెయ్యకుండానే ఇవ్వడం జరిగిందని బాధితుడు ఆరోపించారు. ఇంకెన్నాళ్లు మోసపోవాలని వీరిని అరికట్టే వారే లేరా ఎవరికి ఫిర్యాదు చేయాలి ఎక్కడ ఫిర్యాదు చేయాలి తెలియని పరిస్థితిలో ఉన్నామని బాధితులు తమ బాధలను వినిపిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం దృష్టి సారించి నాణ్యత రహిత వస్తువులను అమ్ముతున్న ప్రజలను మోసగిస్తున్న ఆ ఎలక్ట్రికల్ షాప్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు మోసపోకుండా చూడవలసిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని మండల ప్రజలు అంటున్నారు.

## దివ్యాంగులకు రాయితీ బస్సు పాస్ మేళ

**- డిపో మేనేజర్ శ్యాంసుందర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ:జులై 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం టీజీఎస్ ఆర్టీసీ మణుగూరు డిపో వారిచే మణుగూరు మండలం లోని దివ్యాంగులకు ది . 30.7.24.న మంగళవారం నాడు సురక్ష బస్టాండ్ నందు ఉదయం 10 గంటలకు బస్సు పాస్ మేళ నిర్వహించినని డిపో మేనేజర్ కుదిరుపాక శ్యామ్ సుందర్ గారు ఒక ప్రకటనలో తెలిపినారు .ఇట్టి రాయితీ బస్సు పాసులతో డీలక్స్ బస్సుల యందు ఎక్స్ప్రెస్ బస్సుల యందు పల్లె వెలుగు బస్సులలో 50% రాయితీతో తెలంగాణ రాష్ట్రమంతా ప్రయాణించవచ్చునని తెలిపినారు. ఈ రాయితీ బస్సు కావాల్సిన వారు సదరం సర్టిఫికెట్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ ఒక పాస్ ఫోటో మరియు 50 రూపాయలు తీసుకొని రాగలరు పూర్తి వివరాలకు 7382859142 7659823007 ను సంప్రదించగలరు.

## వరద బాధిత రైతులకి నష్టపరిహారం ఇవ్వాలి




**- ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి**

**- జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జూలై 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బూర్గంపాడు మండల కమిటీ సారపాక పార్టీ కార్యాలయంలో ఎస్.కె అబిదా అధ్యక్షుతన్న జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు రెండు సార్లు వచ్చిన గోదావరి వల్ల లోతట్టు ప్రాంతం ముంపు గ్రామాలకు గోదావరి నీళ్లు ఇళ్లల్లోకి రావటం వల్ల ఆ కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని ఆ కుటుంబాలకి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలి ఇవ్వాలని డిమాండ్ అదేవిధంగా గోదావరి వరదలకు రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని మోతే గ్రామం సారపాక నాగినేని ప్రోల్ రెడ్డిపాలెం బూర్గంపాడు సంజీవరెడ్డి పాలెం సోంపల్లి ఈ ప్రాంతం రైతుల పొలాలు గోదావరిలో మునిగాయి అని పత్తి వరి నారు వరి నాట్లు పెసర ఇతర వాణిజ్య పంటలు గోదావరి వరదలకు నీటిలో మునిగిపోయాయి ఈ రైతులకు ప్రభుత్వం అధికారులు వరద పట్టిన భూములను సర్వే చేసి వారికి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మండల మండలం కార్యదర్శి భయ్యా రాము కమటం మరియమ్మకుంజ రాంబాబు పాండయ్య జీవన్ పాలక రామదేవి శ్రీరాములు రావులమ్మ తిరపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 2ఇన్ ఇంక్లైన్ లో ప్రమాదం వలన గాయపడ్డ కుటుంబన్ని పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



రామగుండం జూలై 29, నిజం న్యూస్. హైదరాబాద్ గచ్చిబౌలి ఒమేగా హాస్పిటల్ లో కార్మిక కుటుంబాన్ని పమర్శించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గని ప్రమాద ఘటన దురదృష్టకరం. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. సెకండ్ షిఫ్టులో జిడీకే 2ఇంక్లైన్ లో జరిగిన ఘటన బాధాకరం.వరుసగా సింగరేణిలో ప్రమాదాలు జరగడం చాలా దురదృష్టకరమని, రక్షణ చర్యలు పాటిస్తూ.. ఉత్పత్తిని సాధించడమే సింగరేణి ఉద్దేశ్యమని,ప్రమాదంలో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలనివారు ఆదేశించారు.ప్రమాద ఘటన కారణాలను తెలుసుకోవాలని సింగరేణి సీఎండీని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.ఆ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని వారి కుటుంబాలకు తెలియజేస్తూ,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని సీఎండీని కోరారు.

## పీ ఓ డబ్ల్యూ పెద్దపల్లి జిల్లా ఏడవ మహాసభ




రామగుండం జూలై 29, నిజం న్యూస్.ఆదివారం రోజు జరిగిన ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) పెద్దపల్లి జిల్లా ఏడవ మహాసభ గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో 150 మంది మహిళలతో నిర్వహించడం,ఈ మహాసభకు ముందు జిల్లా అధ్యక్షురాలు కే జ్యోతి పిఓడబ్ల్యు జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మహాసభ లో మహిళా అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సభకు పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కే జ్యోతి అధ్యక్షతన జరిగిన జిల్లా ఏడవ మహాసభ లో ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ జీ ఝాన్సీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ,ఐఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ తదితరులు మాట్లాడుతూ.. దేశంలో రాష్ట్రంలో మహిళల పట్ల వివక్షత కొనసాగుతుందని పనిచేసే చోట్ల లైంగిక వేధింపులకు గురి అవుతున్నారని అన్నారు. రోజు రోజుకు మహిళలపై అత్యాచారాలు,వరకట్న హత్యలు,లైంగిక వేధింపులు పెరిగిపోయాయి అని అన్నారు. ప్రభుత్వాలు మద్యం, గంజాయి, డ్రగ్స్ ను అరికట్టడంలో విఫలం చెందాయన్నారు. వీటి వలన యువత చెడు మార్గంలో వెళ్తుందని యువతకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించకుండా మత్తు పాన్యాలకు బానిసలు చేస్తున్నారని అన్నారు.బిజెపి ప్రభుత్వం వచ్చాక మహిళల పై హింస మతోన్మాదం పెరిగిపోతుందని మహిళ మల్లయోధులపై బీజేపీ ఎంపీ బ్రిజ్జిభూషణ్ వేధింపులకు పాల్పడ్డారని లైంగిక వేధింపుల చట్టం ఉన్నప్పటికీ అతనిపై ఎలాంటి కేసు నమోదు చేయలేదని అన్నారు.చట్టం అమలు కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.పితృ స్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే నేడు తమ హక్కుల కోసం, భూమి కోసం, ఈ దేశ విముక్తి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సభలో పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు డి బుచ్చమ్మ, ఈ మంగ,ఎస్ రజిత,కే అమృత,సరోజన,శారద,కే స్వప్న, సత్యమ్మ, స్వర్ణలత, ఎం పద్మ. తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం బసంత్ నగర్ రాజీవ్ రహదారి రైల్వే బ్రిడ్జి వద్ద బీఆర్ఎస్ కార్యకర్తల అరెస్ట్




రామగుండం జూలై 29, నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా: బసంత్ నగర్ సమీపంలోని, రామగుండం, బసంత్ నగర్ రాజీవ్ రహదారి రైల్వే బ్రిడ్జి గత కొన్ని నెలలుగా పూర్తి అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బీ ఆర్ ఎస్ నాయకుడు కౌశిక హరి బసంతనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ని సందర్శించి, వారం ంజులలోగా.. ప్రారంబించాలని డిమాండ్ చేశారు.సోమవారం రోజున ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వగా... కార్మిక సంఘాల నేత కౌశిక హరిని ఉదయమే పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.కాగా.. ఆ పిలుపునందుకున్న బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి అంతర్గం పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## డెంగ్యూ జ్వరం తో బాలుడు మృతి





చెన్నరావుపేటరిపోర్టర్ జూలై 29(నిజం న్యూస్ )సోమవారం బోడ మాణిక్యం తండ వాస్తవ్యులు చెన్నారావుపేట్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భూక్యా మోహన్ నాయక్ ఏకైక కుమారుడుభూక్యా జీవన్ 13 సంవత్సరాల విద్యార్థి గత కొద్ది రోజులుగా డెంగ్యూ ఫీవర్ తో బాధపడుతు ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో మరణించడం జరిగింది

## రెండవ విడత విడుదల రైతు రుణమాఫీ ఈనెల 30న ప్రారంభం



ఏటూరునాగారం(ములుగు)జూలై 29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రూ. లక్ష నుండి లక్షన్నర లోపు రెండో విడత నిధులను విడుదల చేయుటకు తేదీ 30.07. 2024 మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి గచే హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించడం జరుగుతుంది. ఇందుకుగాను 30.07. 2024 రోజున మధ్యాహ్నం 12 గంటలకు ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, ములుగు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరుగుచున్నది.కావున సంబంధిత గౌరవ ప్రజా ప్రతినిధులు, ఎంపికచేసిన అర్హులైన రైతులు మరియు సంబంధిత అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరడమైనది.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జిని వినియోగంలోకి తేవాలని బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన



రామగుండం జూలై 29, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గంలోని, ఓరు బ్రిడ్జిని వినియోగం లోకి తీసుకురావాలని బిఆర్ఎస్ కార్యకర్తల ఆందోళనలు చేశారు. అనంతరం వారిని అరెస్టు చేశారు. హైదరాబాద్-రామగుండం రాజీవ్ రహదారి పై బసంత్ నగర్ వద్ద నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జిని వినియోగంలోకి తీసుకురావాలని బీ ఆర్ఎస్ నేతలు ఆందోళన బాట పట్టారు. బ్రిడ్జి సమీపంలో రాస్తా రోకో.. నిర్వహించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే ఓవర్ బ్రిడ్జిని వినియోగంలోనికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆరు నెలల క్రితం పూర్తికాగా.. ఇప్పటివరకు వినియోగంలోనికి తీసుకురాకపోవడంలో, ఆంతర్యం ఏమిటని బీ ఆర్ఎస్ నేత కౌశిక హరి ప్రశ్నించారు. ప్రజల అవసరాల కోసం నిర్మించిన బ్రిడ్జి ప్రజల కోసం ఆందోళన చేపడితే, హౌస్ అరెస్ట్ చేశారని, ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. వెంటనే ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.

## దివ్యాంగులు సదరం స్లాట్ బుక్ చేసుకోవాలి



ఏటూరునాగారం(ములుగు)జూలై29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కొరకు మీసేవ లో ప్రతిరోజు సదరం స్లాట్ బుక్ చేసుకునే అవకాశము కల్పించినదని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సోమవారం ఒక ప్రకటనలోపేర్కొన్నారు.ఇక నుండి కొత్త ఫ్రెష్ సదరం స్లాట్ బుకింగ్ అనేది నిరంతర ప్రక్రియగా ఉంటుందన్నారు. ఎవరైనా ఎపుడైనా స్లాట్ బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. సదరం రేనువల్ మాత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాతే స్లాట్ బుక్ అవుతుందని తెలిపారు.బుక్ చేసుకోగానే స్లాట్ ఉన్నచో, స్లాట్ క్యాంపు తేది, వెన్యూ చూపెడుతుందన్నారు. స్లాట్ లేనిచో రిజర్వు లో ఉంటుందని, ఎపుడైతే స్లాట్ షెడ్యూల్ ఇస్తారో, వారికి ఆటోమేటిక్ గా స్లాట్ అలాట్మెంట్ జరుగుతుందని తెలిపారు.బుక్ కాగానే, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు డిపార్ట్‌మెంట్ ద్వారా మెస్సేజ్ పంపడం జరుగుతుందని, అందులో క్యాంపు, స్లాట్ వివరాలువారికితెలియజేయబడుతుందని తెలిపారు.మీసేవ ఆపరేటర్లు / వి.ఎల్. ఈ లు అందరూ, సిటిజన్ యొక్క మొబైల్ నంబర్‌ను జాగ్రత్తగా, వెరిఫై చేసి నమోదు చేయవలెనని సుంచించారు.ఎడిట్ ఆప్షన్ కూడా క్యాంపు లాగిన్ నుండి తీసి వేయటం జరిగినదని, అన్ని వివరాలు స్పెలింగ్ మిస్టేక్ లేకుండా ఎంట్రీ చేయగలరని, ఫోటో స్కాన్ కూడా మంచిగా చేసి అప్లోడ్ చేయగలరని కలెక్టర్ సూచించారు.

## పాత ప్రతిపాదన ప్రకారమే సీతారామ ఎత్తిపోతల పథకం అమలు చేయాలి



బయ్యారం :జులై.29.(నిజం చెపుతాం)సిపిఐ (ఎం) మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం స్థానిక కోదండరామయ్య ఫంక్షన్ హాల్ లో గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య హాజరై ప్రసంగించారు. గోదావరి నదిపై నిర్మిత తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు పాత నమూనా ప్రకారం ఇల్లందు నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే విధంగా టేకులపల్లి మండలం రోడ్లపాడు వద్ద 2016 సం,, న నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారని, కానీ నేటి వరకు ఒక తట్ట కూడా మట్టి తీయలేదని వారు తెలిపారు. కానీ డిజైన్ మార్చి ఇల్లందు నియోజకవర్గానికి అన్యాయం చేస్తూ సత్తుపల్లి, వైరా ప్రాంతాలకు లబ్ధి చేకూరేలా నిర్మాణం సాగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే పాత డిజైన్ ప్రకారమే రోళ్ళపాడు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ఇల్లందు నియోజకవర్గానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల సిపిఐ(ఎం) అనుబంధ ప్రజా సంఘాలతో ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. బయ్యారం పెద్ద చెరువును కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం పెద్ద చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా చేసి కాలువల శాశ్వత మరమ్మతులు చేపట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా పార్లమెంటు విభజన చట్టంలో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమను, నేడు సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి ఇల్లందు నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీలు పూర్తిగా అన్యాయం చేశారని వారు విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా బంగారం పై తీసుకున్న రుణాలు కూడా రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్నపాక సోమయ్య, అలవాల వీరయ్య, ఆకుల రాజు, కందునూరి శ్రీనివాస్, మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు, వల్లాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గల్లీలు అన్ని గలీజ్...చినుకు పడితే చిత్తడి చిత్తడే...

**- వార్డులో రెండు స్థానం... వసతులలో చివరి స్థానం"..**





తొర్రూర్ జులై 29(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం, తోరూర్ డివిజన్ కేంద్రంలో గల, ఒకటో వార్డు అన్నారం రోడ్డు మార్గం, లోని లెనిన్ నగర్ కు వెళ్లే, వాడలలో, చినుకు రాలితే, రోడ్డంతా చిత్తడి చిత్తడే,, నిత్యం, రద్దీగా ఉండే, ఈ మార్గంలో, సిసి రోడ్డు నిర్మాణ పనులలో, నిర్లక్ష్యంగా ఉన్న, గత ప్రభుత్వాలు, చేసిన తప్పిదాలను ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు , తప్పు, చేయకుండా, ఎక్కడైతే జనావాసం అధికంగా ఉందో, ఆ ప్రాంతంలో రోడ్డు మరుమతులు మంచినీటి సదుపాయాలు మురుగునీటి కి సంబంధించిన డ్రైనేజీ వ్యవస్థను, ఏర్పాటు చేయాలని, వాడల్లో నివసించే ప్రజలు నివాసితులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు, జన ఆవాసాలు లేని ప్రాంతాలలో, మంచి నాణ్యత గల రోడ్లు వేసి, జన ఆవాసం గల ప్రాంతాలలో, రోడ్డు మరమతులే చేపట్టకపోవడం, రాజకీయ నాయకుల తప్పిదమా, స్థానిక మున్సిపాలిటీ అధికారుల, తప్పిదమని అర్థం కాని పరిస్థితిలో ఉంది, ప్రస్తుత,, కాలంలో, ఏ గ్రామంలో చూసిన, వాడవాడలా లో, మంచి సీసీ రోడ్లు, నిర్మించుకుంటున్నప్పుడు, దాదాపు 50 వేలకు పైన జనాభా ఉన్న, మన తోరూరు మున్సిపాలిటీలో, కనీసం రోడ్డు మరమ్మతులు, డ్రైనేజీ సదుపాయాలు, కల్పించకపోవడం, ఇక్కడున్న రాజకీయ నాయకుల, నిర్లక్ష్యమా, సంబంధిత ప్రభుత్వ అధికారుల, అసమర్థత, అని ప్రజలు, మల్లగుల్లాలు పడుతున్నారు,ఈ వార్డులలో కాకుండా, చాలా వార్డులలో, సీసీ రోడ్లు లేకపోవడంతో, ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు కాబట్టి, ఇప్పటికైనా, సంబంధిత అధికారులు వెంటనే, ఇలాంటి రోడ్లపై, నూతన రోడ్లను నిర్మించాలని, ప్రజలు కోరుకుంటున్నారు.

## తెలంగాణ తల్లికి వినతి పత్రం

**- తెలంగాణ రాష్ట్ర సాధన రాష్ట్ర ఉద్యమకారులు**



మంగపేట జూలై 29 (నిజం న్యూస్)తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ కనుక నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కనుక అందులో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వాళ్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేసుకోను విన్నపము ఎన్నికల ముందు ప్రకటన చేయడం జరిగింది ఆ ప్రకటనలో భాగంగానే నేడు ఉద్యమకారులు తెలంగాణ తల్లికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అసెంబ్లీ ఎన్నికల సమయాన ఇచ్చిన హామీలపై సత్వర చర్యగా అమలు చేయుటకు విన్నపము ఏమనగా గత అసెంబ్లీ ఎన్నికల హామీల ప్రకారం తెలంగాణ సాధన ఉద్యమకారులకు కనీస గౌరవంగా ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీలలో సత్వరం అమలు చేయుటకు ఒక్కొక్కరికి ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం మరియు గౌరవ వేతనంగా నెలసరి పింఛను 25000 కుటుంబ హెల్త్ కార్డు గుర్తింపు కార్డు ఉచిత ప్రయాణ సౌకర్యం కనీస హక్కుల సౌకర్యం ఈ అసెంబ్లీ సమావేశాలలో బడ్జెట్ కేటాయించాలని కోరుచున్నాము మంజూరు చేస్తూ అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వానికి మా ఉద్యమకారుల తరఫున విజ్ఞప్తి చేస్తు తెలంగాణ తల్లికి భక్తితో వినతి పత్రం సమర్పించడం జరిగినది .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉద్యమకారుల మండల అధ్యక్షులు శ్రీనివాసాచారి జిల్లా నాయకులు కుంట ఏడుకొండలు ములుగు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్,గూడ వాసుదేవ మూర్తి, సయ్యద్ హుస్సేన్, కౌసర్ పాష, కర్రి శ్రీనివాస,శ్రీనివాస్, అఫ్జల్ ,కొమరగిరి కేశవరావు,లొడంగి లింగయ్య, ఎస్ కే అహ్మద్, రాంగానే నరేందర్, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ కి ఘన స్వాగతం

రామగుండం జూలై 29, నిజం న్యూస్. తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై, పదవి బాధ్యతలు చేపట్టి మొట్ట మొదటిసారిగా రామగుండము నియోజకవర్గ గడ్డ మీద అడుగుపెట్టిన అయిత ప్రకాష్ రెడ్డికి స్థానిక బి పవర్ హౌస్ వద్ద శాలువా కప్పి స్వాగతం పలికిన ,రామగుండము మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి.అనంతరం స్థానిక ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ వద్ద అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల,స్థానిక బస్టాండ్ వద్ద స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన చైర్మన్ ప్రకాష్ రెడ్డి,అధ్యక్షుడు బొంతల రాజేష్ ,ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి.

## ముమ్మరంగా వాహన తనిఖీలు ఎస్సై తాజుద్దీన్



ఏటూరు నాగారం జూలై 29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు. ఏటూరు నాగారం ఏ ఎస్పి సూచనలు మేరకు మావోయిస్టుల బంద్ నేపథ్యంలో ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నారు.గత రెండు రోజుల క్రితం భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతాలలోని గుండాలమండలందామరతోగు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు దళ సభ్యుడు మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం దామరతోగు ఎన్కౌంటర్ ను ఖండిస్తూ ములుగు. భూపాలపల్లి జిల్లాల బందుకు మావోయిస్టులు పిలుపునివ్వడంతో.అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు పోలీస్ బలగాలు మోహరించి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. దామరతోగు ఎన్కౌంటర్ ఖండిస్తూ ములుగు. భూపాలపల్లి జిల్లాల బందుకు పిలుపునివ్వడంతొ మావోయిస్టులు ప్రతీకార చర్యలకు పాల్పడే అవకాశం ఉండడంతో పోలీసు బలగాలు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం. ఎస్సై తాజుద్దీన్. సివిల్. సిఆర్పిఎఫ్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ ధూపకుంట లో పర్యటించిన కార్పొరేటర్ గద్దె బాబు





వరంగల్ ప్రతినిధి జూలై 29 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి ఆదర్శనగర్ ధూపకుంటలో పర్యటించిన కార్పొరేటర్ గద్దె బాబు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో వర్షపు నీరు నిల్వకుండా మునిసిపల్ సిబ్బంది మరియు జెసిబి సహాయంతో డ్రైనేజీలు క్లీనింగ్ చేపించి ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సీజన్లో వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి ఇంటి పరిసరాల్లో డ్రైనేజీ వాటర్ నిల్వ ఉండకుండా చూసుకోవాలి మీ ఇంటిలో కూడా ఎప్పటికప్పుడు చెప్తాలేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలి త్వరలో డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. దూపకుంట నుండి శభునిపేట ధూపకు%శీ%ట నుండి గడేపల్లి మెయిన్ రోడ్డు కి ఇరువైపులా ఇబ్బందికరంగా ఉన్న చెట్లను జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది. అదేవిధంగా కట్టకింద నూతనంగా ఏర్పాటు చేసిన కరెంటు పోల్స్ కి స్ట్రీట్ లైట్లు త్వరలో ఏర్పాటు చేపిస్తామని కార్పొరేటర్ గద్దె బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మకాయల రాజు బరోపట్ల రవి ( రపిద్ ) ప్రధాన కార్యదర్శి మరపాక నాగరాజు షేక్ మాషిక్ గంద్రాతి ప్రభాకర్ యూత్ అధ్యక్షులు రంజిత్ రెడ్డి జందు మహేష్, రహిమత్ మున్సిపాలి జవాన్ సిబ్బంది

## చక్రవర్తి హాస్పిటల్ లో డాక్టర్ల నిర్లక్ష్యంతో బాలుడు మృతి



**- ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు..**

**- బాలుడి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్.. కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్..**

చెన్నరావుపేట్ రిపోర్టర్ జూలై 29(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండలం డాక్టర్ల నిర్లక్ష్యం తో గిరిజన విద్యార్థి మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాలో చోటు చేసుకుంది..హనుమకొండ బాలసముద్రంలోని చక్రవర్తి హాస్పిటల్ లో జ్వరంతో బాలుడు మృతి చెందగా డాక్టర్ల నిర్లక్ష్యం తో బాలుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.నిన్న ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉందంటూ డాక్టర్లు ఇంజక్షన్ వేశారని చెబుతున్నారు. ఆ ఇంజక్షన్ వికటించే ఈ రోజు బాలుడి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. చక్రవర్తి హాస్పిటల్ ఎదుట సోమవారం బాలుని కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు.విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మండల నాయకులు బాలుడి స్వ గృహానికి చేరుకొని బాలుడి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలుడి జీవన్ తండ్రి భూక్య మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేస్తూ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పార్టీకి సేవలు అందిస్తున్నాడు..ఈ కార్యక్రమంలో వీరి వెంట జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపీపీ వీరారెడ్డి మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఉమ్మడి ఎల్లాయగుడెం మాజీ ఎంపీటీసీ రమా బాయి మైబు సింగ్ రాథోడ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధు సూధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేష్ తప్పేట రమేష్ నాయకులు బొంత శ్రీను కుండే కుమారస్వామి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య నర్సు నాయక్ బాణోత్ రమేష్ నాయక్ భాస్కర్ నాయక్ శంకర్ నాయక్ నాయకులు మెంతుల రమేష్ శ్రీనివాస్ రెడ్డి బాబు భాష బోయిన బిక్షపతి బాషబోయిన రమేష్ భూక్య సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

**- పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు**



తొర్రూర్ జులై 29(నిజం న్యూస్)కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) డివిజన్ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నందీశ్వర్ అధ్యక్షుతన జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్ లో తక్కువ నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ విద్యాసంస్థలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా లభిస్తుందని ప్రభుత్వాలను ప్రశ్నించారు.? ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా సంస్థల్లోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చొరవ చూపాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్, రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరల కనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు నెలకు 2500 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం పి.డి.ఎస్.యు. తొర్రూర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తొర్రూరు డివిజన్ అధ్యక్షులుగా బి. నందీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా రామ్ చరణ్, ఉపాధ్యక్షులుగా లోకేష్, సహాయ కార్యదర్శిగా గణేష్, కోశాధికారిగా నరేందర్, సభ్యులుగా వీరన్న, సిద్దు, రవీందర్, డి .సాయి, ఎల్. సుమన్, బి.రవీందర్, సాగర్ తదితరులు ఎన్నికయ్యారు.

## తెలంగాణ మాదిగ ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎంపిక



సిరిసిల్ల టౌన్ జూలై 29(నిజం చెపుతం) సిరిసిల్ల పట్టణ పరిధిలోని పెద్దబోనాలకు లింగంపల్లి మధూకర్ ను నేడు హైదరాబాదులో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసి వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి ప్రకటించారు గత ఇరవై సంవత్సరాల కాలంలో లింగంపల్లి మధూకర్ విద్యార్థినాయకునిగా,తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారునిగా,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారునిగా, బహుజన రాజకీయ పోరాటాల్లో భాగస్వామిగా ఉన్న మధూకర్ భవిష్యత్తులో మాదిగ జేఏసిలో క్రియాశీలకంగా ఉండాలని డాక్టర్ పిడమర్తి రవి ప్రకటించగా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగుతానని,ప్రజాస్వామ్య బద్దంగా హక్కుల సాధనకు జరిగే పోరాటంలో భాగస్వామ్యం చేసినందుకు డాక్టర్ పిడమర్తి రవికి లింగంపల్లి మధూకర్ ధన్యవాదాలు తెలిపాడు.

## జూలై 31న చలో అసెంబ్లీని జయప్రదం చేయండి

**- తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి నిధులు పెంచాలి.**

**- జాబ్ క్యాలండర్ ప్రకటించి చట్టబద్ధత కల్పించాలి.**

**- పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలి.**

**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**




మహబూబాబాద్ బ్యూరో జులై 29 (నిజం న్యూస్):జూలై 31 న పిడిఎస్యు పివైఎం ఆధ్వర్యంలో జరిగే అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడిఎస్యు, పివైఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 31న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తూ బడ్జెట్ లో కేవలం 7.31% నిధులు కేటాయించి చేతులు దులుపుకొంది తక్షణమే బడ్జెట్ ప్రతులను సవరించి 30% నిధులను కేటాయించాలి, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి ఖాళీల వివరాలను అసెంబ్లీలో ప్రకటించాలి, తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి, ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయలు కల్పించాలి అనే డిమాండ్స్ తో చలో అసెంబ్లీని తలపెట్టడం జరిగిందని తెలిపారు. అన్ని ప్రజా సంఘాల నాయకులు మేధావులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, సంతోష్, ప్రణయ్, అఖిల్, రాజేష్, జైపాల్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు మండలం రాజన్న కాలనీ ఇళ్లస్థలాల పోరాట కమిటీ వివిధ సమస్యలపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని కి వినతి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 28 ( నిజం చెపుతాం )చెన్నూరు మండలం బావు రావుపేట శివారు రాజన్న కాలనీ వాసులు కరెంటు, మంచినీరు సౌకర్యం కోసం బోర్లు, రోడ్లు, ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని సింగరేణి పరిరక్షణ బస్సు ప్రారంభ సభకు హాజరైన ముఖ్యఅతిథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారికి వినతి పత్రిక ఇవ్వడం జరిగింది. తమ్మినేని గారు స్పందించి పట్టాలు ఇచ్చి అన్ని సౌకర్యాలు కల్పించేంతవరకు మీ వెనకాల ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బోడంకి చందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, కావి రవి మండల కార్యదర్శి కోటపల్లి, సమ్మక్క, ఉమారాణి, నాగజ్యోతి, నాగేష్, ,బోండ్ల సరిత, కరింభీ, పద్మా,శారద,రేణుక, కుమార్, శ్రీనివాస్, మధు, రమాదేవి, సత్తన్న, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి మండలం జులై 29 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి మండలం పరిధిలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన చిటికెల శ్రీను (వయస్సు:43) %o/శీ% ఇంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లగా మృతుడి కుటుంబానికి గ్రామంలోని సిద్ధి వినాయక యూత్ సభ్యులు కలిసి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. మృతుడి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని వెంకటేష్ అన్న తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ బృందం, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, ఉపాధ్యక్షుడు నాగరాజు, గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్,శ్రీను,బాబు,సురేష్, సైదులు,పరుషరాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు .



## ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి దృష్టికి హెచ్ఎండిఏ లేఅవుట్ భగాయత్ సమస్యలు

**- మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని,**

**- సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 29.( నిజం న్యూస్ )ఉప్పల్ భగాయత్ లోని హెచ్ఎండిఏ లే అవుట్ సమస్యలను భగవత్ లో నివాసముండే పలువురు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కి తెలిపారు,ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న అభివృద్ధి, సౌకర్యాలు, నిర్మించాల్సిన భవనాలు, ఏర్పాటు చేయాల్సిన కాంప్లెక్స్ లు, ఇతర వాటికి సంబంధించిన అనేక అంశాలను ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ ప్రతినిధులు రజిత పరమేశ్వర్ రెడ్డిని కలిసి పలు విషయాలను వివరించారు. భగాయత్ లోని హెచ్ఎండిఏ లే అవుట్ లో ఉన్న అన్ని రకాల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయనున్నట్లుగా ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్ రెడ్డి తెలిపారు.లే అవుట్ లోని ఎనిమిదిన్నర ఎకరాల్లో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ నిర్మాణం కూడా చేసేలా కృషి చేయనున్నట్లుగా హెచ్ఎండిఏ లేఅవుట్ ప్రతినిధులకు రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఈగ సంతోష్ ముదిరాజ్ ,నిధనకవి సుధాకర్ ,సోమ్ జంగయ్య ,గౌరిగ రాజేష్ ,సోమ్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ వెంకటేశ్వరా కాలనీలో సీసీ కెమెరాల ప్రారంభం

**- హాజరయిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 29,( నిజం న్యూస్)ఉప్పల్లోని వెంకటేశ్వరా కాలనీ లో సీసీ కెమెరాలను కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్రెడ్డి ప్రారంభించారు. వెంకటేశ్వరా కాలనీ ప్రతినిధులు, అపార్టుమెంట్ వాసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిదిగా విచ్చేసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. నేను సైతం కార్యక్రమం లో భాగంగా కమ్యూనిటీలో సీసీ కెమారలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేసినట్టుగా అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్ ,శ్రీనివాస్ పాండు లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,సోమయ్య ,కుమారా స్వామి,శ్రీధర్ ,లగాన్ ,చందు ,వినయ్ భాస్కర్ ,రుద్ర మురళి ,శ్రీశైలం రాజేష్ ,మధుసూదన్ రెడ్డి ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట అభివృద్ధి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తోనే సాధ్యం

**- దేవోజు హేమంత్ బిఆర్ఎస్ వి నర్సంపేట పట్టణ అధ్యక్షులు.**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 29(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణం కాంతి వెలుగులతో విరజిల్లాలని.. నర్సంపేట మోడల్ సిటీగారూపుదిద్దే కార్యక్రమంలో భాగంగా వారు ఆనాడు సెంట్రల్ లైటింగ్ తీసుకొచ్చి నర్సంపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరిగింది. సెంట్రల్ లైటింగ్ లో భాగంగా నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డు నందు అరవింద టాకీస్ నుండి మినిస్ట్రీడియం వరకు 46 సెంట్రల్ లైటింగ్ పోల్స్ వేయించి.వాటికి ఇరువైపులా 86 లైటింగ్ బల్బ్స్ అమరచగా.. గత కొన్ని నెలలుగా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల 27 బల్బులు మాత్రమే వెలుగుతున్నాయి.. ఈ విధంగా నర్సంపేట పట్టణం మొత్తం మెయిన్ రోడ్డు మీద సెంట్రల్ లైటింగ్ బల్బ్స్ వెలగడం లేదు. సెంట్రల్ లైటింగ్ పోల్స్ కు అమర్చిన రేడియం లైట్స్ కూడా ఏ ఒక్క పోల్ కు వెలగడం లేదు..మున్సిపల్ అధికారులు కాలయాపన చేస్తూ.కాలిపోయిన సెంట్రల్ లైటింగ్ బల్బులను పట్టించుకునే నాధుడే లేడు..పలు వార్డుల్లో గతంలో నాలుగు బాటల కూడలిలో పెద్ద లైట్లు అమర్చితే..కాలిపోయినయని వాటిని తీసేసి.. నేటికీ సంవత్సరం అవుతుంది.కమిషనర్ గారిని ఏఈ గారిని అడగగా వారు రిపేరుకు వెళ్లాయి అని సాకులు చెబుతున్నారు.నర్సంపేట మెయిన్ రోడ్ల పైన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రజలకు వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో కొంతమంది సమస్యను వాట్సప్ గ్రూపులో పెడితే స్పందించిన అధికారులు.. తాత్కాలిక మరమ్మతులు చెయ్యగా అది రెండు రోజులకే మళ్లీ బొందల మాయమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇకనైనా మున్సిపల్ అధికారులు మేలుకొని పట్టణంలోని సమస్యల పైన తగు చర్యలు తీసుకోగలరు తీసుకొని ఎడల మున్సిపాలిటీ ముట్టడి చేయడం జరుగుతుంది అని బి ఆర్ ఎస్ వి నర్సంపేట పట్టణ అధ్యక్షులు.దేవోజు హేమంత్ అన్నారు.

## నేతాన్నల నిరాహార దీక్షలు



సిరిసిల్ల టౌన్ జులై 29(నిజం చెపుతా%శీ%) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పవర్లూం కార్మికులు,యజమానులు,అసాములు,వైపని,వార్పిన్ మొదలగు అన్ని కార్మికుల ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు కూడా కలుపుకొని జేఏసీ గా 8 వ రోజు రిలే నిరాహార దీక్షలు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ.వేణు సందర్శించి వారికి మద్దతును తెలుపడమైనది.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2001 నుండి 2007 మధ్య కాలంలో వందలాది కార్మికుల మరణాలకు చలించి అప్పటి గౌరవ ముఖ్యమంత్రి గారు వైఎస్ఆర్ గారు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు 50% విద్యుత్ సబ్సిడీ ఇవ్వడం మూలంగా సిరిసిల్లలో పవర్లూం పరిశ్రమ సంక్షోభ నివారణ జరిగి,మనుగడ గాడిలో పడడం జరిగింది, 2017 సంవత్సరంలో యాంలో మెరుగైన ఉపాధి అవకాశాల కోసమని బతుకమ్మ చీరలు ఇచ్చి బతుకులు బాగు చేస్తామని,కుటీర పరిశ్రమగా ఉన్నదాన్ని యూనిట్స్, ఏమసి సంఘాలు పెట్టి ఇండస్ట్రియల్ గా మార్చి,4 రూపాయల కేటగిరిని 8 రూపాయలుగా మార్చి ఈ రోజున విద్యుత్ సబ్సిడీ లేకుండా 10 హెచ్పిపి ల నిబంధనల తో ,4 థ్ కేటగిరి,3 డు కేటగిరిగా మారడం మూలంగా 6,7 నెలలుగా వస్త్ర పరిశ్రమ మనుగడ ప్రశ్నఅర్ధకమైంది.నూలు డిపో లేక,వర్క్ %శీ% ఓనర్ పథకం అమలు కాక,నేతన్న బీమా,త్రిఫ్ట్,నేతన్న చేయూత వుంటాయో వుండయో తెలియక కార్మిక వర్గం తీవ్ర ఆందోళనలో ఉన్నాయి.ఈ సమస్యలు పరిష్కరించాలని ఎంఎల్ఏ లకు కలెక్టర్ లకు జౌళి శాఖ ఉన్నతాధికారులకు,సంబంధిత మంత్రి గారికి విజ్ఞాపణలు చేసినా కూడా 6,7 నెలల నిరీక్షణ ఇంకా ఫలించడం లేదంటే పేదల ప్రభుత్వానిగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నాం.తక్షణమే ఈ సంక్షోభ సమయంలో కార్మికులను ప్రభుత్వం 2023 సంవత్సరానికి సంబందించిన 10% యారన్ సబ్సిడీ ఇచ్చి,ఆ లోపు ఆర్థికంగా ఆదుకోవాలని కార్మిక వర్గానికి మనోత్సయిర్యాని ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతూ ,విద్యుత్ సమస్యను పరిష్కరించి గతంలో మాదిరిగానే విద్యుత్ సబ్సిడీని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

## ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 29,( నిజం న్యూస్)సోమవారం సుమారు 19.15 గంటలకు ఉప్పల్ ట్రాఫిక్ పోలీసు అధికారులు %జ=వీూ% సహాయంతో గుంతలను పూడ్చారు. ఆ సమయంలో ఐటీసీ లిమిటెడ్ ఉద్యోగి బీపేష్ గజ్లే అనే వ్యక్తి తన భార్య ఆర్తితో కలిసి మేడిపల్లి నివాసానికి వెళుతున్నాడు. చిల్కానగర్ బస్ స్టాప్ వద్ద, ఆ వ్యక్తి కుప్పకూలిపోయాడు. అతనికి తీవ్రమైన శ్వాస సమస్య ఉంది అత్యవసర ఇన్స్పెక్టర్ ట్రాఫిక్-1 లక్ష్మి మాధవి %ు% ట్రాఫిక్-2 సూర్య నాయక్, వెంటనే స్పందించి అట్టి వ్యక్తిని పోలీస్ వెహికిల్ లో హాస్పిటల్ కు చికిత్స కోసము పంపించారు. పోలీసులు అత్యవసర పరిస్థితిలో ఎలా స్పందిస్తారు అని నిరూపించారు. బాధితుడిని పోలీసు వాహనంలో వెంకటేశ్వర టెంపుల్ కమాన్ వద్ద ఉన్న సమీప ఆసుపత్రికి పంపడం జరిగింది. అనంతరం వైద్యులు పరీక్షించి ప్రాణాపాయం లేదని చెప్పారు.,

## కంకర మిశ్రమంతో గుంతలను పూడ్చి వేయించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్




సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జులై 29(నిజం చెపుతాం)ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లపై అక్కడక్కడ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని శివాజీ చౌక్, రాజీవ్ చౌక్ లలో ఏర్పడిన గుంతలను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ లు సోమవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి కంకర మిశ్రమంతో గుంతలను పుడ్చి వేయించారు. ఈ కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ లు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. వారి వెంట శానిటేషన్ అధికారి శ్రీనివాస్, నాయకులు తదితరులు ఉన్నారు.

## మహిళల రక్షణకు షీ టీమ్స్ బ్రహ్మాస్త్రం లాంటిది




**- మహిళలు,విద్యార్థినులు ఆపద సమయంలో జిల్లా షీ టీమ్ నెంబర్ 63039 23211 ద్వారా పిర్యాదు చేయవచ్చు.**

వనపర్తి బ్యూరో 29 జూలై (నిజం న్యూస్) : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు సోమవారం అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో గల జూరాల డ్యాం వద్ద షీ టీమ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జూరాల వద్ద గల పర్యాటకులకు విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు షీ టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 63039 23211 వాట్సప్ ద్వారా కూడా పిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. సైబర్ నేరాలపై మోసపోయిన వ్యక్తులు 1930 కు ఫిర్యాదు చేయాలి అని చెప్పారు జిల్లా పరిధిలో పాఠశాలలు/కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్,ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీ టీం ఫోన్ నెంబర్ 63039 23211 కి కాల్ చేసిన కాని, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీమ్స్ సహాయం పొందాలని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో షీ టీం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, అమరచింత పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాములు, షీ టీం కానిస్టేబుల్ కృష్ణయ్య జూరాల డాం వద్ద గల ప్రజలు, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న పశువైద్య సహాయకున్ని సన్మానించిన గోపాల మిత్రులు



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కా రెడ్డి జులై 29(నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల కేంద్రం లో పశు వైద్య శాలలో విధులు నిర్వహిస్తున్న పశు వైద్య సహాయకులు బస్వరాజ్ బదిలీ పై సంజీవరావ్ పేట్ వెళ్లడం జరిగింది.. ఈ స్థానంలో సిర్గాపూర్ లో విధులు నిర్వహిస్తున్న సూర్యకాంత్ రావడం జరిగింది. ఈ సందర్భంగా మండలం లోని గోపాల మిత్రలు సోమవారం నాడు పశు వైద్య కేంద్రం నందు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశి వారికి సన్మానం చేశారు. మరియు వారు ఇప్పటి వరకు చేసిన సేవలు అందించిన తోడుబాటును కొనియాడారు. మరియు నూతనంగా విధులకు వచ్చిన సూర్య కాంత్ ను సాలువాతో సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో వి ఏ బస్వరాజ్. సూర్య కాంత్. ఓ ఎస్ రాములు. గోపాల మిత్రలు రాజేందర్ రావ్ జాదవ్ మోహన్.. సెక్ మోహినొద్దీన్. రాములు రైతులు పాల్గొన్నారు

## ప్రణాళిక బద్ధంగా చిల్కానగర్ డివిజన అభివృద్ధి : కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 28,( నిజం న్యూస్ )చిల్కానగర్ డివిజన్లోని నార్త్ కళ్యాణపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, ముద్దమ్ శ్రీనివాస్ యాదవ్, బాలు గౌడ్, బంటి గౌడ్, మార్క శీను, గణేష్ కాలనీ అధ్యక్షులు శివారెడ్డి, నర్సింహులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మొదలగురు పాల్గొన్నారు.

# 10పి.ఎం.ఆర్ గెలుపు.. లక్డారం గ్రామ అభివృద్ధికి మలుపు...








**● వ్యూహాత్మకంగా గ్రామాభివృద్ధి**

**● జిల్లాలోనే అత్యుత్తమ మాడల్ పంచాయతీ నిర్మాణం**

**● నీటి సమస్యపై పోరాటం..గ్రామానికి పుష్కలంగా తాగునీరు**

**● పీ.ఎం.ఆర్ గెలుపు నల్లేరుపై నడకే**

పటాన్ చెరు జులై 29 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం లక్డారం గ్రామంలో స్థానిక ఎన్నికల కోలాహలం అప్పుడే మొదలైంది.గత రెండు రోజుల క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి స్థానిక ఎన్నికల నిర్వహణ గురించి జరిగిన సమీక్షా సమావేశంలో ఆగస్టు చివరాఖరివరకు ఎన్నికలు నిర్వహించేలా చూడాలని అందుకు తగిన విధంగా సిద్ధం కావాలని అధికారులను ఆదేశించడంతో నాయకులు గ్రామాలలో ఓటర్ లిస్ట్ లను క్షుణ్ణంగా పరిశీలించే పనిలో నిమగ్నమయ్యారు.ఇక లక్డారం విషయానికి వస్తే తాజా మాజీ సర్పంచ్ పడమటి సువర్ణా మాణిక్య రెడ్డి పనితీరుపై ప్రజలు సంతృప్తి వ్యక్తపరుస్తున్నట్లు తెలుస్తుంది.అయితే గత సర్పంచుల పనితనాన్ని పరిశీలిస్తే గడిచిన ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధే గణనీయంగా జరిగినట్లు గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక సమరం అంటేనే గల్లీకోనాయకుడు ఉండడం సహజం గ్రామస్థాయి ఎన్నికలు పార్టీలకతీతంగా జరుగుతాయి అన్నది ఎంత నిజమో వ్యతిరేకత అంతే సహజం.కానీ ముక్కుసూటి తనంతో వ్యవహరించే పడమటి మాణిక్య రెడ్డి రాజకీయాల్లో గత 20 సంవత్సరాలుగా ఉంటూ 2006 లో ఎం.పీ.టీ.సీగా గెలిచి లక్డారం గ్రామాభివృద్ధిలో తాను ఎం.పీ.టీ.సీ నిధులను సాధించడంలో ఉత్తమ గ్రామపంచాయతీ సర్పంచులతో పోటీపడి సాధించాడు అన్న పేరు వచ్చింది. దీంతో ఎం.పీ.టీ.సీ గా చేసిన అనుభవం అందుకు స్థానిక ఎమ్మెల్యేకు డి భుజం అన్న పేరుతో లక్డారం గ్రామాన్ని గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధి పదాన నడిపాడు అనడంలో సందేహమే లేదు.కాలుష్య గ్రామాల్లో ఒకటైన లక్డారం గ్రామం ఒకప్పుడు తాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడేది.గ్రామ మహిళలు తాగునీటి కోసం కిలోమీటర్ల కొద్దీ నడిచి తాగునీరు తెచ్చుకునేవారు కానీ ఈ ఐదు సంవత్సరాల్లో పడమటి మాణిక్య రెడ్డి పోరాటంతో గ్రామానికి తాగునీటి సమస్య తొలగిపోయింది.గ్రేటర్ కు కూతవేటు దూరంలో ఉన్న గ్రామమైన ఆ గ్రామం వంక ఎవరు చూసిన పాపాన పోలేదు కానీ నేడు మౌలిక వసతుల్లో నేటి పరిస్థితులకు తగ్గట్టుగా ముందు వరుసలో ఆ గ్రామం నిలుస్తుంది అంటే అందుకు పడమటి మాణిక్య రెడ్డి ఒంటరి పోరాటమే అని చెప్పవచ్చు.

**వ్యూహాత్మకంగా గ్రామాభివృద్ధి.!**

అభివృద్ధిలో ఉత్తమ పంచాయతీలతో పోటీపడి ముందుకు సాగాలన్న సంకల్పంతో ఉన్న పడమటి మాణిక్య రెడ్డి లక్డారం గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడు.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో జిల్లా అధికారులను,మండలాధికారులను ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ మౌలిక వసతుల కల్పనలో ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో విజయం సాధించాడు.గ్రామం లో పారిశుద్ధ్యం,మురుగు వ్యవస్థ,విద్యుత్తు సరఫరాకు సంబంధించిన సమస్యలపై పటిష్టమైన ప్రణాళికలతో ఒక్కొక్క సమస్యను చేదిస్తూ ప్రస్తుతం మురుగు లేని గ్రామంగా లక్డారం గ్రామాన్ని నిలిపాడు అనడంలో సందేహం లేదు.గ్రామాభివృద్ధిలో ఆయన భార్య సర్పంచ్ సువర్ణా మాణిక్య రెడ్డిని ప్రోత్సహిస్తూ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడు.అంతేకాకుండా నూతన హంగులతో నిర్మించిన గ్రామ పాఠశాల,ఆటస్థలంతో చాలా విస్తీర్ణంగా,ఉన్నా ఇరుకు గదులతో విద్యార్థిని,విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉండేది.ఇది గ్రహించిన పడమటి మాణిక్య రెడ్డి సంబంధిత శాఖ అధికారులను సంప్రదించి దాతల సహకారంతో ఓ సుందరమైన నూతన హంగులతో పాఠశాల భవనాన్ని నిర్మించి విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బంది లేని పాఠశాల భవనాన్ని అందించారు.అంతేకాకుండా ఎప్పుడో స్వతంత్రం వచ్చిన నాటి నుంచి ఓ చిన్న గది లాంటి భవనంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఎం.పీ,ఎమ్మెల్యే నిధులతో పాటు స్థానిక క్రషర్ల యాజమాన్యాలతో సంప్రదించి యావత్ లక్డారం గ్రామం గర్వంగా తలెత్తుకునేలా రెండంతస్తుల భవనం విశాలమైన ఖాళీ స్థలంతో నూతన హంగులతో ఎంతో సుందరంగా గ్రామ సచివాలయాన్ని నిర్మించడంలో ఆయన కృషి ఎనలేనిది ఈ భవనం ఉండే వంద సంవత్సరాలు లక్డారం గ్రామంలో పడమటి మాణిక్య రెడ్డి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలువనుంది.ఇలాంటి గ్రామపంచాయతీ సంగారెడ్డి జిల్లాలో ఏ గ్రామంలో లేదు అనడంలో సందేహమే లేదు..

**క్రషర్ల ఏర్పాటు ప్రభుత్వ నిర్ణయం....**

కాగా త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏ కోణంలో పరిశీలించినా పడమటి మాణిక్య రెడ్డి గెలుపు నల్లేరుపై నడకే అని గ్రామస్తులు అంటున్నారు.గ్రామాన్ని పట్టిపీడిస్తున్న క్రషర్ల భూతం వెనక మాణిక్య రెడ్డి ఉన్నాడంటూ పసలేని ఆరోపణలు కొందరు నాయకులు చేస్తున్నారు.కానీ మాణిక్య రెడ్డి మాత్రం చిరునవ్వుతో క్రషర్ల ఏర్పాటు అనేది ప్రభుత్వానికి సంబంధించిన విషయం.ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలను మైనింగ్ లేదా అసైన్మెంట్ చేసే అధికారం ఉంటుంది.ప్రభుత్వమే మైనింగ్ కు అప్పగిస్తే మైనింగ్ వ్యాపారులు రారా అందులో నా పాత్ర ఏముంటుంది అంటూ సమాధానం ఇచ్చారు.నిజమే కాదా క్రషర్లు ఈ ప్రాంతంలో గత 30 సంవత్సరాలుగా ఉన్న విషయం సదరు నేతలు గ్రహించాలి అంటూ సమాధానం ఇచ్చారు.ఎవరు ఎన్ని చెప్పినా రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో నా విజయాన్ని ఎవరు ఆపలేరు.ప్రజలే నన్ను గెలిపిస్తారు.అంటూ ఆయన అంటున్నట్లు తెలుస్తుంది.

**పట్టు వదలని.. ముక్కుసూటితనం....**

అయితే ఇంతకుముందు జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో లక్డారం గ్రామ సర్పంచ్ గా రిజర్వేషన్లలో భాగంగా పడమటి సువర్ణ మాణిక్య రెడ్డి పోటీపడి గెలిచారు.ఆమె భర్త మాజీ ఎం.పీ.టీ.సీ పడమటి మాణిక్య రెడ్డి ప్రజలతో ముక్కుసూటితనంగా ఉంటూ ఉన్నది ఉన్నట్లు అన్న పేరు తెచ్చుకున్నారు.ప్రస్తుతం త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల మార్పు జరగకుండా ఎన్నికలు నిర్వహిస్తే పడమటి మాణిక్య రెడ్డి గెలుపు తథ్యం.ఇతర పార్టీలకు చెందిన నాయకులంతా ఏకమై పోటీపడినా గ్రామస్తులు మాత్రం పడమటి మాణిక్య రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపాడు అన్న అభిప్రాయంలో ఉన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆర్భాటాలకు పోకుండా గుప్త సహాయాలు చేయడంలో తనకు తానే సాటి అన్న పేరు పి.ఎం.ఆర్ సొంతం.ఇక తన అన్న కొడుకు పడమటి శ్రీకాంత్ రెడ్డి మాణిక్య రెడ్డికి తలలో నాలికలా ఉంటూ గ్రామస్తులకు ఏదైనా ఆపద వస్తే పార్టీలకు,కులాలకు అతీతంగా సహాయం చేయడానికి వెనకడుగు వేయకుండా సహాయం చేస్తూ తన బాబాయ్ కి తగ్గ వారసుడు అన్న పేరు సంపాదించుకున్నారు.ఏది ఏమైనా మరి కొద్ది రోజుల్లో జరగబోయే లక్డారం సంగ్రామంలో పడమటి గాలిని తట్టుకొని నిలబడే నేతలు ఎవరో వేచి చూడాల్సిందే.

**ఆపద్బాంధవుడు.. ఆపత్కాలంలో రక్షకుడు.....**

ఎవరికి ఏ అవసరం వచ్చినా పీ.ఎం.ఆర్ ఆపద్బాంధవునివలే వెన్నంటే నిలుస్తాడు.అంటూ లక్డారం గ్రామ యువకుడు సునీల్ అన్నాడు. గ్రామంలోని చాలామందికి ఎన్నో సందర్భాల్లో ఆయన గుప్త సహాయాలు చేస్తూ తన సున్నిత మనస్తత్వాన్ని ప్రదర్శిస్తారని అన్నారు. తాను చేసే సహాయం ఇతరులకు ఎవ్వరికి తెలవనివ్వకుండా ప్రచార ఆర్భాటాలకు దూరంగా ఉండటం ఆయన గొప్పతనానికి నిదర్శనం గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశాడు.రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో వందశాతం మళ్లీ ఆయనే సర్పంచ్ గా గెలుస్తాడు.గెలిపిస్తాం అని సునీల్ కుమార్ అన్నాడు.

# విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం

**- ప్రజలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం: సీపీ సుధీర్ బాబు ఐపిఎస్**

**- శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల భాగస్వామ్యం పెంచేందుకు ప్రత్యేక చర్యలు**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 29,( నిజం న్యూస్)రాచకొండ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సీపీ సుధీర్ బాబు ఐపిఎస్ కమిషనరేట్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇస్తూ నూతన పంథాలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అయ్యేలా, ప్రజల్లో పోలీసు వ్యవస్థ మీద నమ్మకం మరింత పెరిగేలా అధికారులు సిబ్బందికి మార్గదర్శకత్వం చేస్తున్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో సాంకేతికత వినియోగంతో పాటు విజుబుల్ పోలీసింగ్ అత్యంత కీలకం పాత్ర పోషిస్తుందని, రాచకొండ కమిషనరేట్ పరిధిలో "విజుబుల్ పోలీసింగ్, సత్వర స్పందన, సాంకేతికత వినియోగం" ఈ మూడింటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అందుకే రాచకొండలో నేరతీవ్రత క్రమంగా తగ్గుతోందని కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ పేర్కొన్నారు. ప్రతీ ఏరియాలోనూ బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సైకిల్ పెట్రోలింగ్ నేరాలను అరికట్టడం కోసం ప్రజలకు పోలీసులపై నమ్మకం పెంచేందుకు డయల్ 100, 112 ద్వారా వచ్చే ఫిర్యాదులపై అధికారులు, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ పోలీస్ సిబ్బంది వేగంగా స్పందిస్తున్నారని, బాధితుల వద్దకు వీలైనంత తక్కువ సమయంలో త్వరగా చేరుకునేలా పని చేస్తున్నామని తెలిపారు. గతంలోనూ రాచకొండలో పనిచేసిన అనుభవంతో రాచకొండ పరిధిలోని అన్ని ప్రాంతాల మీద సంపూర్ణ అవగాహన ఉందని, పోలీసు సిబ్బంది అన్ని ఏరియాల్లో, ప్రతి వీధిలోనూ పెట్రోలింగ్ చేయాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ తో పాటు సైకిళ్ళ ద్వారా పెట్రోలింగ్ చేయడాన్ని మొదలు పెట్టామని, ఇప్పటికే కమిషనరేట్ పరిధిలోని ప్రతీ పోలీసు స్టేషన్కు 3-5 సైకిళ్లను పంపిణీ చేశామని, శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానిక ఠాణా సిబ్బంది ఆయా ప్రాంతాల్లో సైకిళ్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పెరుగుతున్న మహిళా పోలీసుల భాగస్వామ్యం,ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంలో మహిళా పోలీసుల పాత్రను పెంచేలా క్షేత్ర స్థాయిలో విధుల నిర్వహణలో మహిళా సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిషనర్ తీసుకుంటున్న చర్యల ద్వారా మహిళా సిబ్బంది కూడా ఉత్సాహంగా బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ విధులు నిర్వర్తిస్తున్నారు. మహిళా సిబ్బంది చేస్తున్న సైకిల్ పెట్రోలింగ్ ద్వారా ప్రజలకు పోలిసులపై భరోసా లభిస్తోంది. రాచకొండ కమిషనరేట్ పరిధిలో అనేక మంది మహిళ సిబ్బంది పోలీస్ శాఖలో పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని, ప్రభుత్వ చొరవతో, మహిళలు కూడా అధిక సంఖ్యలో పోలీసు శాఖలో చేరుతున్నారని, ప్రతి రిక్రూట్మెంట్ లోను ఉత్సాహంగా పాల్గొంటున్నారని కమిషనర్ పేర్కొన్నారు. రాచకొండ మహిళా సిబ్బంది సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రత్యేక షి టీమ్స్ ద్వారా సమాజంలో స్త్రీలకు ఎదురయ్యే వేధింపుల నుండి రక్షణ కల్పిస్తున్నామని మరియు మహిళలు, చిన్నారులు, వృద్ధుల పట్ల నేరాలకు పాల్పడే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా వినియోగం మీద ఉక్కుపాదం మోపుతామని, డ్రగ్స్ సరఫరా చేసే పలు అంతర్రాష్ట్ర ముఠాలను అరెస్టు చేసి కఠిన చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు అహర్నిశలూ పని చేస్తున్నామని, ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. నేరాలను అరికట్టడంలో అందరితో కలిసికట్టుగా పనిచేస్తామని, పోలీస్ సిబ్బంది సంక్షేమంపై కూడా దృష్టిసారిస్తామని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ప్రజలు నేర భయం లేకుండా ఉండాలంటే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నేరాలను అదుపు చేయాలని పిలుపునిచ్చారు.

# బోనాల పండుగ సందర్భంగా పలు ఆలయాలను సందర్శించిన తెలంగాణ సంపత్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 29,( నిజం న్యూస్ ) ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ డివిజన్ నేతాజీ నగర్ జంట నగరాల బోనాల పండుగ సందర్భంగా పోసాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి హాజరైన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్,ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో నిర్వహించిన తొట్టెల ఊరేగింపుకు గడ్డం సాయికిరణ్ గారితో కలిసి హాజరైన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్.ముషీరాబాద్ నియోజకవర్గం ముషీరాబాద్ బి.ఆర్.ఎస్ వి నాయకుడు కార్తిక్ యాదవ్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి హాజరైన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్.ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు సందీప్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మల్కా యశస్వి గారితో కలిసి హాజరైన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ గారు.ఉప్పల్ నియోజకవర్గం డా ఏఎస్ రావు నగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి హాజరైన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ గారు.ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీలో యశ్వంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపుకు హాజరైన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్,మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ టిఆర్ఎస్ యూత్ లీడర్ వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి హాజరైన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్.



# మేరమ్మ యాడి పెద్దమ్మ యాడి



**- మైసమ్మ తల్లి మమ్ము చల్లంగా దీవించు తల్లి.**
**- దేయ్యాల గుండు తండాలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు.**

మహేశ్వరం, జులై 29 నిజం న్యూస్ ప్రతినిధి : మైసమ్మ తల్లి మమ్ములను కాపాడుమంటూ దే య్యాల గుండు తండాలోని ప్రజలు బోనం ఎత్తి గ్రామదేవతలను వేడుకున్నారు. పోతురాజుల విన్యాసాలతో బోనాల పండుగ దయ్యాల గుండు తండాలో ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం మండల పరిధిలోని దయ్యాల గుండు తండాలో ఆదివారం నాడు పెద్దమ్మ మేరమ్మ యాడి బోనాల పండుగను ప్రజలంతా కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా తండా ప్రజలంతా కలిసి పెద్దమ్మ మేరమ్మ యాడి తల్లులకు అభిషేకాలు చేసి ప్రతి గడప నుండి ఆడపడుచులు బోనం ఎత్తుకొని యువకులు నృత్యాల పోతురాజుల ఆటపాటలతో తండాలోని వీధుల్లో అంగరంగ వైభవంగా బోనాల పండుగను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో రమావత్ రవి నాయక్, గోపాల్ నాయక్, మోహన్ నాయక్, మాజీ ఉపసర్పంచులు రవి నాయక్, జగన్ నాయక్, రమావత్ భాస్కర్ నాయక్, రమావత్ చందు నాయక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ గారు ఒక్కరోజు కే నా మీదేశ భక్తి



**- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు.**
**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్.**

మహేశ్వరం, జూలై 29 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రధాని నరేంద్ర మోడీ దేశ భక్తిని ఒక రోజే చాటుతార అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూన్ 7న ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కరోజే ఖాదీ దుస్తులను ధరించాలని చెప్పడం వారు తప్పుపట్టారు. నరేంద్ర మోడీ ఆయన ఇచ్చిన పిలుపు భారతదేశంలోని ప్రజలకు ఒక్కరోజే దేశభక్తిని చాటే విధంగా ఉందని వారు ధ్వజమెత్తారు. ఎల్లవేళలా ఖాదీ దుస్తులను వాడాలని దేశ ప్రజలకు ఎందుకు పిలుపునివ్వడం లేదని వారు ప్రశ్నించారు. రాజకీయ లబ్ది పొందేందుకే ఈ కంటి తుడుపు దేశభక్తి లను విరమించుకోవాలని అన్నారు. ఎల్లప్పుడూ ఖాదీ దుస్తులను వాడి చేనేత కార్మికుల కుటుంబాలకు వెలుగులు నింపాలని వారు సూచించారు. దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించే విధంగా కృషి చేయాలి కానీ ఇలాంటి ప్రకటనలు సబబు కాదని వారు అన్నారు. విదేశీ వస్తువుల నిషేధాన్ని బహిష్కరించి స్వదేశీ, దేశీయ కార్పొరేట్ విధానాలను తీసుకురావాలని వారు అన్నారు. నిజమైన దేశభక్తులైతే విదేశీ కంపెనీల బహిష్కరణ చేయాలని, గ్లోబలైజేషన్ వ్యతిరేక విధానం తీసుకురావాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గ్లోబలైజేషన్ విధానాన్ని తీసుకువచ్చి దేశం మీద రుద్దుతారని వారు మండిపడ్డారు. వచ్చే ఆగస్టు 7న చేనేత దినోత్సవం అని ఖాదీ ని ధరించాలని ఒక రోజుకే దేశభక్తిని పరిమితతం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దేశ ప్రజల మీద, కులవృత్తుల మీద మీకు ఎంతటి ప్రేమ అభిమానాలు ఉన్నాయో దీని వల్ల తేటతెల్లమవుతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా విదేశీ వస్తువులకు స్వస్తి పలికి స్వదేశీ వస్తువుల పైన ప్రేమానురాగాలు చూపాలని వారు హితవు పలికారు.

# దశలవారీగా మున్సిపాలిటీ అభివృద్ధి



**- చైర్మన్ కాంటేకర్ మధుమోహన్.**

మహేశ్వరం, జూలై 29 నిజం, న్యూస్ ప్రతినిధి:మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్ అన్నారు. సోమవారం రావిరాల చెరువు కట్ట వద్ద జరుగుతున్న సాసర్ డ్రైన్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రావిరాల సి పి టి సి నుండి వండర్ల వరకు ప్రయాణికుల వేగ నియంత్రణ కొరకు స్పీడు బ్రేకర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ప్రదేశాలలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వాహనదారులు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ అభివృద్దె ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# అన్నదాన కార్యక్రమం



మహేశ్వరం, జూలై 29 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శివగంగ దేవాలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సోమవారం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకర విషయం అని ఆయన తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. శ్రీ రాజరాజేశ్వరి స్వామి నియోజకవర్గ ప్రజలను ఎల్లప్పుడూ చల్లగా దీవించాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు దీపా భాస్కర్ రెడ్డి, శివగంగా దేవాలయ చైర్మన్ అల్లే కుమార్ దేవాదాయ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారికే నామినేటెడ్ పదవులు



**- స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి.**
**- త్వరలో మున్సిపాలిటీగా మహేశ్వరం.**
**- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**

మహేశ్వరం, జూలై 29 నిజం, న్యూస్ ప్రతినిధి:కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించబడుతుందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలోని రఘుపతి కాంప్లెక్స్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టాసుఖాలలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారికే సముచితస్థానం కల్పించబడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆయన సూచించారు. ప్రతి కార్యకర్త సమిష్టి కృషితో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మహేశ్వరానికి మహర్దశ రానుందని ఆయన తెలిపారు. మహేశ్వరం త్వరలోనే మున్సిపాలిటీగా ఆవిర్భవించే దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ప్రజా పాలనలో తమ సమస్యలను చెప్పుకునేందుకు వీలుగా పరిపాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు. గడీల పాలనకు చమర గీతం పాడి ప్రజా పాలనను కొనితెచ్చుకున్నామని ఆయన అన్నారు. పదవుల విషయంలో పార్టీ నిర్ణయమే అంతిమ నిర్ణయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, పీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన యాదయ్య, వత్తుల రఘుపతి, ఇజ్రాయిల్, రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి, మర్యాద మురళీధర్ రెడ్డి, శివ గంగా దేవాలయ చైర్మన్ అల్లె కుమార్, ప్రశాంత్ రెడ్డి, ఆవుల యాదయ్య, కాకి ఈశ్వర్ ముదిరాజ్, బంగారు గల్ల లాజర్, ఇంద్ర కంటి నరసింహా గౌడ్, గుండె మోని అంజయ్య ముదిరాజ్, గోపాల్ నాయక్, చేపంగి శ్రీకాంత్, వత్తుల నారాయణ, అలే రాకేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు



**- దరఖాస్తును పరిశీలిస్తున్నకేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ**
**- త్వరలోనే సింగరేణి పాఠశాలను పరిశీలించనున్న కేంద్ర బృందంలి**
**- వచ్చే ఏడాది నుండి ప్రయోగాత్మకంగా ఆర్టీ-2 సెక్టార్-3**
**- సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభం**
**- చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ వెల్లడి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జూలై 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి భవన్,సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు గల మరింత నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశంతో సింగరేణి పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విద్యా బోధనను ప్రవేశపెట్టడానికి యాజమాన్యం ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది. తొలుతగా రామగుండం-2 ఏరియాలోని యైటింక్లైన్ కాలనీలో ఉన్న సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రవేశ ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమైంది. ఈ మేరకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధీనంలోని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్( సీబీఎస్ఈ)కు దరఖాస్తు సమర్పించింది. ఈ విషయాన్ని ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సెకండరీ విద్య విధానం నుండి సీబీఎస్ఈ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) విధానంలోకి సింగరేణి పాఠశాలల్లో బోధన జరుపుకోవడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని రాష్ట్ర విద్యాశాఖ నుండి ఒక అనుమతి లేఖను(నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) కూడా సింగరేణి సంస్థ పొందింది. ఈ లేఖను జతపరుచుతూ సీబీఎస్ఈ బోర్డుకు గత వారం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించింది. తమ పాఠశాలలో వచ్చే ఏడాది నుండి సీబీఎస్ఈ బోధనకు అనుమతి ఇవ్వాలని సింగరేణి సంస్థ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖను కోరింది. ఈ లేఖను స్వీకరించిన కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ప్రధాన కార్యాలయం నుంచి త్వరలోనే ఒక ఉన్నతస్థాయి బృందం సింగరేణి పాఠశాల పరిశీలనకు రానుంది. ఆ బృందం వారు సింగరేణి పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న తరగతి గదులను, పాఠశాల క్రీడా మైదానం , ప్రయోగ శాలలు, ఇతర మౌలిక వసతులు తదితర అన్ని అంశాలను పరిశీలించి తమ శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తారు. ఈ పని రానున్న మూడు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. అనంతరం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇక్కడి వసతులపై సంతృప్తి చెందినట్లయితే ప్రాథమికంగా రామగుండం-2 ఏరియాలోని సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రారంభించేందుకు అనుమతించే అవకాశం ఉంది. ఇదే పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే.కార్మికుల పిల్లలకు అత్యుత్తమ విద్య కోసం సీబీఎస్ఈ బోధనను సింగరేణి పాఠశాలల్లోని విద్యార్థులకు అందించాలని సంస్థ ఛైర్మన్ భావించారు. మొదట సెక్టార్-3 పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభించాలని, అనంతరం శ్రీరాంపూర్ ఏరియాలోనూ దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే సింగరేణిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలను ఆధునికీకరణ ప్రక్రియ ప్రారంభించారు. మౌలిక సదుపాయాలు, కంప్యూటర్లు, ల్యాబ్ తదితర సౌకర్యాల కోసం అవసరమైన అనుమతులు జారీ చేశారు. ఈ మేరకు సింగరేణి విద్యా శాఖ పర్యవేక్షణలో సివిల్ విభాగం ఆధ్వర్యంలో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. సింగరేణి పాఠశాల్లో సీఈఎస్ఈ బోధనకు చొరవ తీసుకున్న సంస్థ ఛైర్మన్కు కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.

# దళితులపై దాడి అమానుషం



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా జూలై 29 వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలో తేదీ 27 శనివారం ఉదయం 8:30 ప్రాంతంలో దళిత మాల గట్టు వెంకటమ్మ పై మూకుమ్మడిగా దాడి చేసిన కురువగొల్ల లోడే బీరయ్య లోడే పర్వతాలు లోడే చిన్నమ్మ లోడే రేణుక లు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించిన మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు.మల కేశవులు రేవల్లి లో ఉన్న మాల వాడలో చెన్నకేశవ స్వామి గుడి ముందు జరిగిన సమావేశంలో మాట్లాడుతూ దాడి చేసిన వారి ఇల్లు దాడికి గురైన వెంకటమ్మ ఇల్లు పక్కన ఉండడం వలన ఊరి గ్రామ పెద్దల సమక్షంలో రెండు నెలల క్రితం సైడ్ మీదికి వచ్చి అందరూ పోవడానికి దళిత మాల వెంకటమ్మ సొంత స్థలం నుంచి 10 ఫీట్ల స్థలాన్ని రోడ్డు కోసం వినిపించడం జరిగింది పెద్దమనుషుల తీర్పును గౌరవించకుండా మేము ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందని అక్కడ ఉన్న ఖాళీ స్థలాన్ని కబ్జా చేయడానికి ఉద్దేశపూర్వకంగా బీరయ్య పర్వతాలు ఎల్లమ్మ రేణుకలు నలుగురు కలిసి 27 తేదీ ఉదయం 8:30 గంటల నిమిషములకు పెద్దమనుషుల తీర్పు చేసిన ప్రకారం రోడ్డు హద్దులుగా నాటిన రాళ్లను పీకి గోడను ధ్వంసం చేయడానికి చూసిన దళిత మాల గట్టు వెంకటమ్మ వారి దౌర్జన్యాన్ని అడ్డగించే ప్రయత్నం చేయగా మాల లంజే తక్కువ కులం దాన నీవు మమ్ములను అడ్డగిస్తావా అని ఆగ్రహంతో కులం పేరుతో దూషిస్తూ చెప్పులతో దాడి చేసి పిడి గుద్దులు గుద్దిన నిందితులను కఠినంగా శిక్షించాలని మాలల చైతన్య సమితి పోలీసు అధికారులను కొరత ఉన్నాం దళితులను ఎవరైనా ఆగ్రహంతో చూసినా కన్నెర చేసిన సాక్షాలు అవే దాని ఆధారంగా ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయవచ్చు వెంకటమ్మ ఒంటరిగా ఉన్నది చూసి మూకుమ్మడి దాడి చేశారు పోలీసు అధికారులను మేము ఒకటే విజ్ఞప్తి చేస్తా ఉన్నాం దళిత చట్టాలను నిక్కచ్చిగా అమలు చేస్తే దళితులపై దాడులు అరికట్టవచ్చు నాటి నుంచి నేటి వరకు సమాజంలో దళితులపైన వివిధ రకాల దాడులకు గురవుతూనే ఉన్నారుతూనే ఉన్నారు దళితులకు రక్షణ కవచం లా ఉన్న డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఉన్న దళిత చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పోలీస్ అధికారులు అమలు చేయాలి లేకపోతే ఇలాంటి దాడులకు దళిత బహుజనులు బలి అవుతున్నారు. అంబేద్కర్ గారు ఆనాడే చెప్పారు మేకలవలే బలి కావద్దు సింహాలై గర్జించండి మిమ్ములను మీరే రక్షించుకోండి అని చెప్పాడు దళిత బహుజనలో చైతన్యం కండి మనపై జరుగుతున్న దాడులు మనమే ఎదురు తిరిగి ఎదుర్కోవాలి ఈ సమావేశంలో పత్తి యాదయ్య శేఖర్ గోవిందు సైదులు శివ మద్దెల రామచంద్రయ్య తలారి తిరుపతయ్య అన్నల్ దాస్ మాసయ్య అన్నల్ దాస్ చెన్నయ్య ఇమ్మడి నిరంజన్ గట్టు నరసింహా తో పాటు రేవల్లి గ్రామ మాలల చైతన్య సమితి గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# సామాన్యుడి పై మరోసారి విషం చిమ్మిన దుండగులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 29,నిజం న్యూస్)గత 15సంవత్సరాలుగా బోడుప్పల్ 15వ డివిజన్ లో టిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ సిగురు.రేణుక-రవికుమార్ కలిగినంతలో సొంత డబ్బులతో డివిజన్ లోని వివిధ కాలనీలలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, ప్రజాసేవే దైవకార్యముగా భావిస్తూ ముందుకు వెళ్తున్న మమ్మల్ని అణగదొక్కాలని, అణిచివేయాలని రక రకాలుగా ఇప్పటికే అనేకసార్లు వేధింపులకు గురిచేసారు. అయినా కూడా ఎక్కడ మేము ఎవరికీ భయపడకుండా ప్రజాసేవ లో వెనకడుగువేయకుండా మేము ఎంచుకున్న దారిలో ముందకు వెళు_ంటే,ఎక్కడ వారి రాజకీయ భవిష్యత్తుకి అడ్డు వొస్తున్నామనో లేక ఇంకా వేరే కారణమో కానీ బోనాల పండుగ సందర్భంగా బోడుప్పల్ 15వ డివిజన్ ప్రారంభం అమ్మసాని వెంకట్ రెడ్డి నగర్ కార్నర్ లో మేము పెట్టిన మా ఫ్లెక్స్ ని ఒక్కరోజు కూడా గడవకముందే అర్ధరాత్రి దొంగల్లాగా, మమ్మల్ని ప్రత్యక్షంగా ఏమి చేయలేము అని మా బొమ్మతో ఉన్నా ఫ్లెక్సీని నామరూపాలు లేకుండా చించివేశారు. ఈ విషయం పై మేము మునిసిపల్ సిబ్బందిని సంప్రదిస్తే వారికి ఎటువంటి సంబంధం లేదు అని తెలియజేసారు.ఇలా దొంగల్లాగా మా ఫ్లెక్స్ లని చింపేయటం, మా నేమ్ ప్లేట్స్ ని ఎత్తుకెళ్ళటం ఇది నాలుగోసారి. మమ్మల్ని మానసికంగా వేధిస్తే మేము ప్రజాసేవ నుండి తప్పుకుంటామని భావిస్తే అది వీళ్ళ మూర్ఖత్వం. మీరు ఎంతెంత చిల్లర వేషాలు వేస్తుంటే అంతకు పదింతలు మేము ప్రజాసేవలో ముందుకు వెళ్తామే తప్ప వెనకడుగు వేసే ప్రసక్తే లేదు అని తెలియజేస్తున్నారు,మేము బోడుప్పల్ గ్రామములో జన్మించని కారణమో , ఎక్కడినుండో వొచ్చి ఇక్కడ ఇల్లు కట్టుకుని మా రాజకీయ ఎదుగుదలకి అడ్డొస్తున్నామనో వీళ్ళని ఎం చేసిన మమ్మల్ని ఏమి చేయలేరని అర్ధరాత్రుళ్లు దొంగల్లాగా ఇలాంటి వేషాలు వేస్తున్నారు అని మేము ఇక్కడ పుట్టకపోయి ఉండొచ్చు కానీ అందరిలాగే ప్రభుత్వానికి అన్ని రకాల టాక్సులు చెల్లించి నిజాయితీగా జీవిస్తున్నామని, మీము ప్రజాసేవ చేసి, ప్రజలకి ఉపయోగపడే పనులు చేసి ప్రజల మన్నలు పొంధినమ్ అంతే తప్ప మాలాంటి సామాన్యులని, ప్రజాసేవ చేసే వాళ్ళని అణగదొక్కి ఎదగాలనుకోవటం ఇకముందుందు ఎవరైనా మాలాగే ప్రజాసేవ చేయాలనుకునే వాల్లు వెనక్కి పోయేలాగా చేయకండి అని వాపొయ్యారు.

# కల్వకుర్తి నియోజకవర్గంలోని నిరుపేదల శ్రేయస్సే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు



**- దాదాపు 2500 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 150 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్.**

- పూర్తి 1600(పదహారు వందల)మందికి పైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణీ.

కల్వకుర్తి వెల్దండ జులై 29 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల కేంద్రంలో ఏ.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి నిర్వర్తించిన ఉచిత కంటి వైద్య శిబిరం నేటితో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర నేత్రాలయ వారిచే ఈనెల 19వ తేదీన ప్రారంభం అయ్యి 11 రోజుల పాటు నిర్విరామంగా కొనసాగిన.ఈ ఉచిత కంటి శిబిరంలోదాదాపు 2500(రెండు వేల ఐదు వందల మందికి) పైగా పరీక్షలు నిర్వహించగా దాదాపు 165(నూట అరవై ఐదు) మంది కంటి శుక్లాల పేషెంట్లకు ఆపరేషన్ ప్రిపేర్ చేయగా వారిలో150(నూట యాభై)మంది పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశామని,మిగతా 15 మంది పేషెంట్లు వివిధ కారణాలతో ఆపరేషన్ కి గైర్హాజరయ్యారని,దాదాపు 1600(పదహారు వందల) మందికి పైగా కంటి అద్దాల పంపిణీ చేశామని,వీరిలో 260(రెండు వందల అరవై) మందిని శంకర నేత్రాలయ చెన్నై బేస్ హాస్పిటల్ కి ప్రిఫర్ చేశామని,నియోజకవర్గ నిరుపేదల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు కూడా ఇంకా పెద్ద ఎత్తున కొనసాగుతాయని తెలియజేశారు.ఈ సందర్భంగా సర్జరీల అనంతరం పేషెంట్లు మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవను ఎప్పటికీ గుర్తించుకుంటామని,నియోజకవర్గ పేద ప్రజలకు పెద్ద దిక్కుగా ఉంటూ,ఇంత మంది వృద్ధులకు వికలాంగులకు కూడా విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్,ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,మల్లయ్య,రమేష్ నాయక్, కొండల్, యాసిన్, కొండల్డ్డి,హస్సన్,గణేష్,మల్లేష్,శేఖర్,శ్రీపతి,లాలు,శ్రీను,శ్రీను,మహేష్,కళ్యాణ్,భాస్కర్, మల్లేష్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ బాలస్వామి ని శాలువాతో సత్కరించిన ఆటో యూనియన్



బోనకల్, జూలై 29. నిజం చెపుతాం.సోమవారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బోనకల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ బాలస్వామి ని నూతనంగా ఎస్సైగా ప్రమోషన్ రావటం తో ఆయనను బోనకల్ టు జగ్గయ్యపేట, ఆళ్లపాడు ఆటో స్టాండ్ ఓనర్లు, డ్రైవర్ శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ టు జగ్గయ్యపేట ఆటో ప్రెసిడెంట్ షేక్ జాన్ పీరా, వైస్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, సెక్రెటరీ పుట్ట నాగులు, ఆటో ఓనర్స్, డ్రైవర్స్ తదితరులు పాల్గొని తమ సంతోషాన్ని తెలియజేశారు.